విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్
గుంటూరు, పల్నాడు

ఆదివారం 20 ఏప్రిల్ 2025 8 పేజీలు

ఈ -వ్యర్థాలు పర్యావరణ రక్షణకు అవరోధాలు

- ఎలక్ట్రానిక్ వ్యర్థాల సేకరణను ఉద్యమంగా చేపట్టి కాలుష్యాన్ని నివారిద్దాం
- జిల్లా కలెక్టర్ జి లక్ష్మీశ, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్

విశాలాంధ్ర - విజయవాడ: ఎలక్ట్రానిక్ వ్యర్థాల వల్ల తీవ్రమైన అనర్థాలు పొంచి ఉన్నాయని, వ్యర్థాలను రీసైకిలింగ్ చేయడం ద్వారా విలువైన లోహాల వృదాలను అరికట్టడంతో పాటు పర్యావరణాన్ని పరిరక్షించుకోవడంలో భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ, శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ ప్రజలకు పిలుపునిచ్చారు. స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో శనివారం స్థానిక బెంజ్‌సర్కిల్ సమీపంలోని నారా చంద్రబాబు కాలనీలో ఏర్పాటు చేసిన ఈ - వ్యర్థాల ప్రత్యేక నిర్వహణ (స్పెషల్ డ్రైవ్) కార్యక్రమానికి కలెక్టర్ డా. జి. లక్ష్మీశ, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, విఎంసి కమిషనర్ సిహెచ్ ధ్యాన చంద్రలు ముఖ్య అతిధిగా హాజరై స్థానిక ప్రజల నుండి ఎలక్ట్రానిక్ వ్యర్థాలను సేకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రాన్ని కాలుష్య రక్షితంగా తీర్చిదిద్దాలన్న దృఢ సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. ప్రతి నెల ఒక థీమ్‌తో పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు చేపడుతుందన్నారు. ఇందులో భాగంగా ఈనెల ఈ వ్యర్థాల సేకరణ ప్రత్యేక డ్రైవ్‌గా చేపట్టినట్లు తెలిపారు. మారుతున్న కాలానికి అనుగుణంగా కంప్యూటర్, లాప్ టాప్, ప్రింటర్, ఫాక్స్, సెల్‌ఫోన్, లాండ్ ఫోన్, ఛార్జర్, మైక్రోవేవ్, ఎలక్ట్రికల్ కుక్కర్, టీవి, డివిడి, రిమోట్, స్టీరియో టేప్ రికార్డర్, ఏసిలు, వాషింగ్ మిషన్లు, ఫాన్, పాత మోటార్లు, కరెంట్ వైర్లు, వాటర్ హీటర్ వంటి ఎలక్ట్రానిక్ వస్తువుల వినియోగం నానాటికి పెరుగుతుందన్నారు. దైనందిక జీవితంలో ప్రతి ఒక్కరూ ఎలక్ట్రానిక్ వస్తువులను వినియోగించనిదే ఒక్క క్షణం కూడా గడవని పరిస్థితి ఉందన్నారు. కేవలం విజయవాడ నగరంలో ప్రతి రోజు 700 కిలోల ఎలక్ట్రానిక్ వ్యర్థాలను ప్రజలు పారవేస్తున్నట్లు వెల్లడవుతుందన్నారు. ఎలక్ట్రానిక్ వస్తువులలో ఉండే లెడ్, కాడ్మియం, మెర్క్యూరీ, బెరీలియం వంటి మూలకాలు అతి ప్రమాదకరమైనవని తెలిపారు. ఎమ్మెల్యే గద్దె మాట్లాడుతూ పరిశ్రమలు ఎక్కువగా ఉన్న నగర ప్రాంతాలలో ఎలక్ట్రానిక్ వస్తువుల వినియోగం అధికంగా ఉంటుందన్నారు. నిరుపయోగంగా ఉన్న ఎలక్ట్రానిక్ వ్యర్థాలను ప్రత్యేకంగా సేకరించేందుకు కలక్షన్ సెంటర్లను ఏర్పాటు - మిగతా 2 లో

15 నుంచి ఏఐవైఎఫ్ జాతీయ మహాసభలు

గోడపత్రికను ఆవిష్కరించిన నాయకులు

విశాలాంధ్ర - గుంటూరు సిటీ : అఖిలభారత యువజన సమాఖ్య 17వ జాతీయ మహాసభలో తిరుపతి నగరంలో మే 15వ తేదీ నుంచి 18వ తేదీ వరకు జరుగుతాయని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్.వలి తెలిపారు. కొత్తపేటలోని సీపీఐ కార్యాలయంలో జాతీయ మహాసభల గోడపత్రికలను శనివారం ఆవిష్కరించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ జాతీయ మహాసభలకు దేశ నలుమూలల నుంచి ఏఐవైఎఫ్ ప్రతినిధులతో పాటు జాతీయ నాయకత్వం పాల్గొంటుందని, యువతను చైతన్యపరచడం, యువతలో సామాజిక స్పృహను పెంపొందించడమే ఈ మహాసభల ప్రధాన లక్ష్యమని అన్నారు. మే 15వ తేదీన తిరుపతి నందు జరగబోయే యువతి, యువకుల భారీ ప్రదర్శన కార్యక్రమంలో గుంటూరు జిల్లా నుండి వందల సంఖ్యలో యువకులు పాల్గొని భారీ ప్రదర్శన కార్యక్రమం జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక, నిరంకుశ పాలన గురించి, దేశంలో పెరుగుతున్న నిరుద్యోగం గురించి, విద్య, వైద్యం, ఉపాధి హక్కులపై చర్చించి భవిష్యత్ కార్యాచరణ - మిగతా 2 లో

మోదీ ప్రయత్నాలను తిప్పి కొట్టాలి

విశాలాంధ్ర - గంపలగూడెం : 75 సంవత్సరాల స్వాతంత్రం లో హిందూ, ముస్లిం క్రైస్తవులు ,హిందూ - ముస్లింభాయ్, భాయ్ అంటూ కలిసికట్టుగా జీవిస్తున్నామని సీపీఐ నాయకులు తిరువూరు నియోజకవర్గ కార్యదర్శి షేక్. నాగుల మేర అన్నారు. ఆయన శని వారం కేంద్రం వక్ఫ్ బోర్డు బిల్లును ప్రవేశపెట్టి ఆమోదం తెలిపిందని దానికి నిరసనగా తోట మూల నుంచి గంపల గూడెం గాంధీ సెంటర్ వరకు నల్ల బ్యాడ్జీలు ధరించి భారీ శాంతియుత ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో పాల్గొన్న సీపీఐ నాయకులు షేక్. నాగుల్ మేరా మాట్లాడుతూ స్వాతంత్ర పోరాటంలో ముస్లింలు ముందున్నారని ,కేంద్రం అంబేద్కర్ రాజ్యాంగానికి తూట్లు పొడుస్తుంది ఆయన విమర్శించారు. కేంద్రం ముస్లింలు అరబ్ నుంచి వచ్చారు, తిరిగి వెళ్ళిపోండి అంటే వెళ్ళిపోతారా సోదరులారా అని ఆయన ప్రశ్నించారు. భారత పౌరులుగా జీవిద్దామని ఆయన అన్నారు. 70 సంవత్సరాలు స్వాతంత్ర చరిత్రలో అక్బర్ కట్టించిన పార్లమెంట్ భవనంలో పార్లమెంట్ సమావేశాలు ఇటీవల వరకు నడిచాయని ఆయన గుర్తు చేశారు. వక్ఫ్‌బోర్డు బిల్లుపై సీపీఐ, సీపీఎం పార్టీలు మాత్రమే వ్యతిరేకంగా పనిచేస్తున్నాయని దీనికి అన్ని రాజకీయ పార్టీలు మద్దతు ప్రకటించి నిలవాలని నాగుల మేర రాజకీయవాదులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి మద్దిరెడ్డి. వెంకటేశ్వర్ రెడ్డి, మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ముస్లింలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఈ-వ్యర్థాల కాలుష్యంతో చేటు

స్వచ్ఛాంధ్ర- స్వచ్ఛ దివస్‌లో జీవీ, లావు, జూలకంటి

విశాలాంధ్ర - వినుకొండ : రాష్ట్రంలో ఎక్కడపడితే అక్కడ గుట్టలుగా పేరుకుని పోతున్న ఈ వ్యర్థాలతో భవిష్యత్ తరాలకు తీరని చేటని, సమర్థ నిర్వహణ పరిష్కారమని ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనే యులు, తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ పార్టీ నేత, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పిలుపునిచ్చారు. మన ఇల్లు ఎంత శుభ్రంగా ఉంచుకుంటామో, పరిసరాలను కూడా అలానే చూసుకున్నప్పుడు, ఈ- వ్యర్థాలపై అవగాహనతో మెలిగినప్పుడే ముప్పు తప్పించుకోగలమన్నారు. వినుకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించిన స్వచ్ఛాంధ్ర- స్వచ్ఛ దివస్‌లో ఎంపీలావు శ్రీకృష్ణదేవరాయలు, ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు, మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు. ఈ-వేస్ట్ కలెక్షన్ సెంటర్‌ను ఎంపీ లావు, చీఫ్‌విప్ జీవీ ప్రారంభించారు. అధ్యాపకులు, విద్యార్థులు, కూటమి నేతలతో కలిసి పరిసరాలలో చెత్త శుభ్రం చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు రీ సైకిల్, రీప్రాసెస్, రీ యూజ్ విధానం, డస్ట్ బిన్స్ వాడకం, పర్యావరణ పరిరక్షణ, పరిశుభ్రతల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించి స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఎంపీ లావు ప్రతి ఇంట్లో ఈ-వేస్ట్‌ను సమర్థంగా నిర్వహించుకోవాలన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో 80లక్షల టన్నుల వరకు సాధారణ వ్యర్థాలు పేరుకుపోయాయని, వాటికి ఈ-వ్యర్థాల ను కలిస్తే సమస్య తీవ్రం అవుతుందన్నారు. వ్యర్థాల కారణంగా కొన్నిప్రాంతాల్లో మనుషులు నివసించలేని దుస్థితి ఇప్పటికే చూస్తున్నామని, భవిష్యత్ అలా కాకుండా ఇప్పటి నుంచే జాగ్రత్త పడాల్సిన అవసరం ఉందన్నారు. ఇంట్లోనే తడి, పొడి చెత్తను వేరు చేస్తున్నట్లే ఈ వ్యర్థాలనూ జాగ్రత్తగా డిస్పోజ్ చేయాలన్నారు. చీఫ్‌విప్ జీవీ మాట్లాడుతూ ఆరోగ్యం బావుండాలంటే ముందు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచు కోవాలన్నారు. దిల్లీ లాంటి ప్రాంతాల్లో కాలుష్యంతో ఊపిరితిత్తులు సహా అనేక అనారోగ్యాలు వస్తున్నాయని, మరణాలు సంభవిస్తున్నాయని, క్యాన్సర్లు ప్రబలుతున్నా యన్నారు. అందుకే ప్రపంచంలోని అనేక దేశాలు వ్యర్థాల నిర్వహణ, కాలుష్య నియంత్రణపై దృష్టి - మిగతా 2 లో

పరిశుభ్రతతో ప్రజారోగ్యం

కలెక్టర్ డీకే బాలాజీ

విశాలాంధ్ర - గన్నవరం : ఉపయోగంలో లేని ఎలక్ట్రానిక్ వస్తువులు వల్ల మానవునిపై దుష్ట ప్రభా వం పడుతుందని డీకే బాలాజీ అన్నారు. గన్నవరం మండలం బుద్ధవరం గ్రామంలో శనివారం స్వర్ణ అంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా గ్రామాలలో ఎలక్ట్రానిక్ వేస్ట్ కార్యక్రమం నిర్వహించారు. కలెక్టర్ పాల్గొని మాట్లాడుతూ - మిగతా 2 లో

జర్నలిజం పవిత్రమైన వృత్తి 5లో

క్రమశిక్షణ, అంకితభావాల్లో మార్గదర్శి - 8లో

ఇంటికినీరు ఏళ్లతరబడి అందని తీరు - 3లో

అవరోధాలు

(మొదటి పేజీ తరువాయి)

చేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ- వ్యర్థాలను రిసైకిలింగ్ చేయడం ద్వారా సేకరించిన మినరల్స్ కెమికల్స్ ద్వారా కోట్లాధి రూపాయలు ఆదాయం సమకూర్చుకోవచ్చునని తద్వారా ఆర్థికాభివృద్ధి దోహదపడుతుందన్నారు. నగర పాలక సంస్థ కమీషనర్ సిహెచ్ ధ్యాన చంద్ర మాట్లాడుతూ స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర ద్వారా నగరాన్ని సుందరనగరంగా తీర్చిదిదేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రజలు ప్రజాప్రతినిధులు అధికారులు ఉద్యోగుల భాగస్వామ్యంతో పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహించి మలేరియా, డెంగ్యూ అంటు వ్యాధుల నివారణకు కృషి చేస్తున్నామన్నారు. ఈ వ్యర్థాల ప్రత్యేక డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా నగర వ్యాప్తంగా అన్ని వార్డుల పరిధిలో ఈ వ్యర్థాలను సేకరించే ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. అనంతరం స్థానిక ప్రజల నుండి ఈ వ్యర్థాలను సేకరించారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొంటామని పచ్చదనం పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇస్తామని ఈ వ్యర్థాల సేకరణలో భాగస్వాములవుతామని కాలుష్య రహిత జిల్లాగా తీర్చిదిద్దడంలో తన వంతు సహకారం అందిస్తామని ప్రతిజ్ఞ చేయించి అవగాహన ర్యాలీలో పాల్గొన్నారు. కార్యక్రమంలో అడిషనల్ కమీషనర్ చంద్రశేఖర్, స్థానిక కార్పోరేటర్ చెన్నుపాటి క్రాంతిశ్రీ, నగరపాలక సంస్థ జోనల్ కమీషనర్ కె. షమ్మీ, ఇన్‌చార్జి ఛీఫ్ మెడికల్ ఆఫీసర్ గోపాల కృష్ణ నాయక్, స్థానిక నాయకులు చెన్నుపాటి గాంధీ, నారా చంద్రబాబు కాలనీ నిర్వాసితులు పాల్గొన్నారు.

ఏఐవైఎఫ్ జాతీయ మహాసభలు

(మొదటి పేజీ తరువాయి)

ఈ మహాసభలలో రూపొందించుకోని యువతను పోరాటాల వైపు తీసుకు వెళ్ళే విధంగా నిర్ణయాలు జరుగుతాయని తెలిపారు. ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు జంగాల చైతన్య మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ తన మాటల గారడితో యువకులను, నిరుద్యోగులను మోసం చేస్తున్నారని, ఒక్క ప్రభుత్వ రంగ సంస్థలైన నెలకొల్పలేని ప్రధానమంత్రిగా నరేంద్ర మోడీ చరిత్రలో మిగిలిపోతారని అన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి పది మాసాలైనా ఇప్పటివరకు డీఎస్సీ నోటిఫికేషన్ కూడా ఇవ్వలేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ గుంటూరు జిల్లా కార్యదర్శి యస్వంత్, నగర కార్యదర్శి బన్నీ, ఏఐవైఎఫ్ నాయకులు అరుణ్, ఖాసిం వలి, రెహ్మాన్, సుభాని, సద్దాం తదితరులు పాల్గొన్నారు.

కాలుష్యంతో చేటు (మొదటి పేజీ తరువాయి)

పెట్టాయన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు తలపెట్టినట్లు 2047కల్లా స్వర్ణాంధ్రప్రదేశ్ సాధనలో స్వచ్ఛాంధ్ర కీలక భూమిక పోషించనుందన్నారు. ట్యూబ్ లైట్లు, మొబైల్ ఫోన్లు, వైర్లు, పాతటీవీ లు, బ్యాటరీలు అనేకరూపాలైన ఈ-వ్యర్థాలను మున్సిపల్ సేకరణ కేంద్రాల్లోనే ఇవ్వాలని కోరారు. స్వచ్ఛత, ఈ వ్యర్థాల నిర్వహణ ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులతోనే కాక... ప్రజలూ బాధ్యతగా తీసుకోవాలన్నారు. ప్రతివార్డు, ప్రతివాడలో ఈ-వ్యర్థాలపై అవగాహన కల్పించాలని, స్వచ్ఛాంధ్రలో వినుకొండపట్టణాన్ని ముందు నిలపాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే జూలకంటి మాట్లాడుతూ పరిశుభ్రత ప్రాధాన్యతను పిల్లలకు విద్యార్థి దశ నుంచే తెలియజేయాలన్నారు. స్వచ్ఛ దివస్ ఒక సామాజిక కార్యక్రమం అని.. ప్రభుత్వాలు ఒక్కటే ఈ పని చేయలేవన్నారు. ఇంట్లోని వ్యర్థాలు వేరు చేసి ఇవ్వాలని, ఇంట్లో చెత్తను కాల్వల్లో వేయకూడదని సూచించారు. ఈ-వేస్ట్‌ను సమర్థందా రీ సైకిల్ చేసుకుంటే సంపద సృష్టికి కూడా అవకాశం ఉంటుందని, అలాకాదని ఎక్కడబడితే అక్కడ పడేసి అనర్థాలను కొనితెచ్చుకోవద్దని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో కమిషనర్ ఎం సుభాష్ చంద్రబోస్, శానిటరీ ఇన్స్పెక్టర్ ఎస్.కె.ఇస్మాయిల్, విద్యాశాఖ అధికారి జఫరుల్లా, తదితరులు పాల్గొన్నారు.

మెమరీ ఆఫ్ ది వరల్డ్‌లో నాట్య శాస్త్రానికి గుర్తింపు

విశాలాంధ్ర - కూచిపూడి : భారతదేశ నాగరికత వారసత్వం అయిన నాట్య శాస్త్రానికి ప్రత్యేక గుర్తింపు లభించడంతో నాట్య క్షేత్రమైన కూచిపూడిలో కళాకారుల లో ఆనందం వెల్లి విరిసింది. యునెస్కోలోనాట్యశాస్త్రానికి, భగవద్గీతకు అంతర్జాతీయ గుర్తింపు లభించిన సమాచారం ప్రసార మాధ్యమాలలో హల్ చల్ కావడంతో పాటు కేంద్ర సాంస్కృతిక మరియు పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ ప్రకటించడంతో కూచిపూడి నాట్యాచార్యులు శనివారం తమ ఆనందాన్నిమిఠాయిల రూపంలో పలువురితో పంచుకున్నారు. ఇది ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రతి భారతీయుడికి గర్వకారణమైన క్షణం అని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం కూచిపూడి శ్రీ సిద్ధేంద్ర యోగి నాట్య కళా పీఠం ఉప ప్రధానాచార్యులు డాక్టర్ చింతా రవి బాలకృష్ణ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోఎం.పీ.ఏ విద్యార్థులతో పాటు వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ చింతా రవి బాల కృష్ణ, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఏలేశ్వరపు శ్రీనివాసులు, గ్రంథాలయ పాలకులు వైవి ఫణి కుమార్ పాల్గొన్నారు.

ప్రజారోగ్యం

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహణ వాటి అవగాహన కల్పించారు విద్యార్థులు పాత ఎలక్ట్రానిక్ వస్తువులు పారేయకుండా దాన్ని ఏ విధంగా ఉపయోగపడతాయో సద్వినియోగం చేసుకోవాలని సూచించారు గన్నవరం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు గ్రామా ల్లో స్వచ్ఛత ఉండాలని ప్రతి నెల మూడో శనివారం గ్రామాల్లో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహిస్తున్నారని ఈ కార్యక్రమం వల్ల గ్రామాల్లో పరిశుభ్రంగా ఉండటం వల్ల ప్రజారోగ్యం మెరుగుపడుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో కృష్ణా జిల్లా కలెక్టర్ డీ.కే బాలాజీ జిల్లా ప్రత్యేక అధికారి రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ మంజీర్ జిలానీ సమూన్ ఎమ్మార్వో శివప్రసాద్ ఎండిఓ స్వర్ణలత గ్రామ సర్పంచ్ బడుగు బాలమ్మ వైస్ ఎంపీపీ కొమ్మరాజు సుధీర్ అధికారులు కోట మీ నాయకులు పాల్గొన్నారు.

వికాస్ రెయిన్‌బో పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

విశాలాంధ్ర - గుడివాడ : స్థానిక సత్యనారాయణ పురంలోని వికాస్ రెయిన్ బో ఇంగ్లీషు మీడియం పాఠశాలలో శనివారం గ్రాడ్యుయేషన్‌డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాఆనికి ముఖ్య అతిధిగా పాల్గొన్న విశ్రాంత ఎం.ఇ.వో భవిరి శంకరనాథ్ పాల్గొన్నారు. సుమారు 60మంది విద్యార్థులకు సర్టిఫికేట్‌లు, పట్టాలను అందుకున్నారు. విద్యార్థులు నృత్యాలు, సాంస్కఋతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్డులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

స్వచ్ఛ మచిలీపట్నం గా తీర్చిదిద్దడమే మంత్రి కొల్లు రవీంద్ర లక్ష్యం

విశాలాంధ్ర బ్యూరో - మచిలీపట్నం : స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం నగరంలోని 45వ డివిజన్ పరిదిలో సచివాలయ సిబ్బంది మరియు శానిటేషన్ సిబ్బందితో కలిసి డివిజన్ ఇన్చార్జ్ ఫణికుమార్ పాల్గొని డ్రైనేజీలలోని ప్లాస్టిక్ వ్యర్దాలను తీసివేసి అంబేద్కర్ సర్కిల్ వద్ద భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్. అంబేద్కర్ సాక్షిగా స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఇన్చార్జ్ ఫణికుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని పరిశుభ్రంగా ఉంచాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని రూపొందించారని,రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర సూచనలతో మన మచిలీపట్నం నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు పలు సూచనలు చేశారన్నారు. నగరంలోని 45వ డివిజన్ ప్రజలు కూడా తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత ఉందని, ప్లాస్టిక్ వాడకం వలన అనేక అనర్థాలు ఉన్నాయ ని డ్రైనేజీల్లో ప్లాస్టిక్ వేయడం వలన ఎన్నో ఇబ్బందులు వస్తున్నాయని మనమందరం కలిసి ప్లాస్టిక్ రహిత మచిలీపట్నం చేయడంలో భాగస్వాములు కావాలన్నారు. నగరంలో 45వ డివిజన్‌ను ఆదర్శ డివిజన్‌గా తీర్చి దిద్దడానికి డివిజన్ ప్రజల సహకారం ఎంతో అవసరమన్నారు. ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని ఆరోగ్యవంతమైన, ఆహ్లాదకరమైన జీవితాన్ని గడపడానికి సంసిద్ధులు కావాలన్నారు. ఈ కార్యక్రమం లో 45వ డివిజన్ సచివాలయ అడ్మిన్ షేక్ అల్లాబక్షు, సచివాలయ శానిటేషన్ సెక్రటరీ మాచవరపు మానస తదితర సచివాలయ సిబ్బందితో పాటు డివిజన్‌శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

తిరువూరులో స్వర్ణాంధ్ర- స్వచ్ఛఆంధ్ర

విశాలాంధ్ర-తిరువూరు: పట్టణంలోని అయ్యప్ప స్వామి గుడి వద్ద నుండి మున్సిపల్ కార్యాలయం వరకు స్వర్ణ-ఆంధ్ర,స్వచ్ఛ-ఆంధ్ర,స్వచ్ఛ-తిరు వూరు కార్యక్రమంలో భాగంగా ఉన్న డ్రైనేజీ పూడిక తీయించుట మరియు పరిసరాలను శుభ్రపరిచి కార్యక్రమాన్ని శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు శ్రీనివాసరావు మాట్లా డుతూ చంద్రబాబు సంకల్పం ప్రకారం రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించే స్వర్ణ-ఆంధ్ర భాగంగా స్వచ్ఛ తిరువూరు నిర్వహించడం జరిగింది అని అన్నారు. మన పరిసరాలను మనం పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల మనకి ఎటువంటి అనారో గ్యాలు రాకుండా ఉంటాయని అన్నారు. ప్లాస్టిక్ వ్యర్థాల్ని డ్రైనేజీలో వేయకుండా చెత్త సేకరించే వాళ్ళకి అందించిన వల్ల భూగర్భ జలాల కి పశువులుకి ఎటువంటి హాని జరగకుండా ఉంటుందని గుర్తు చేశారు.మనం పడేసే ప్లాస్టిక్ బ్యాగులు, కవర్లు లాంటివి ఆవులు,పశువులు తిని మరణిస్తున్నాయని అన్నారు. పట్టణంలో ప్రధాన రహదారి ఇరువైపులా ఉన్న డ్రైనేజీని, పిచ్చి మొక్కలు, చెత్త,రకరకాల వ్యర్థ పదార్థాలను శుభ్రపరచారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రాబోయే రోజుల్లో ప్రతి నెల ఒక శనివారం నాడు ఈ కార్యక్రమాన్ని చేపట్టాలని అన్నారు. రానున్న వర్షాకాలంలో ప్రతి నెలలో మూడు శనివారాలు ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని కోరారు.మన పరిసరాల్లో ఇంట్లో ఉండే ఎలక్ట్రానిక్ వేస్ట్ ని సేకరించినందుకు ఈ వేస్ట్ అనే ప్రక్రియని మొదలుపెట్టడం జరిగింది అని అన్నారు. తదనంతరం స్వర్ణ-ఆంధ్ర స్వచ్ఛ-ఆంధ్ర ప్రతిజ్ఞని చేయడం జరిగింది.ఈ కార్యక్రమం ముగిసిన అనంతరం డంపింగ్ యార్డ్,చెత్త సేకరణ విభాగము వెళ్లి పరిశీలించారు. చెత్త సేకరణ తీసుకువచ్చే విధానం డంపింగ్ యార్డ్ లో చెత్తని వేరుపరిచే విధానాన్ని అడిగి తెలుసుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ లొవరాజు, టిడిపినాయకులు,కార్యకర్తలు,మున్సిపల్ పారిశుద్ధ కార్మికులు పాల్గొన్నారు.

అవగాహనతో ప్రమాదాల నివారణ

విశాలాంధ్ర - గుడివాడ : సరైన అవగాహనతో అగ్ని ప్రమాదాలు నివారించడంతో పాటు ప్రమాద తీవ్రతను సైతం తగ్గించవ్చని సహాయ జిల్లా అగ్నిమాపక అధికారి (ఏడిపీఓ) జె. అందజనేయులు అన్నారు. స్థానిక అగ్నిమాపక కేంద్రములో అగ్నిమాపక వారోత్సవాలు ఆరోవ రోజు సందర్భముగా హాస్పటల్స్ నందు అగ్నిప్రమాదలపై అవగాహన కల్పించుటలో భాగముగా గుడివాడ పట్టణంలోని ఏరియా ప్రభుత్వ హాస్పిటల్, ప్రైవేట్ హాస్పిటల్ నందు అగ్నిమాపక సిబ్బంది అగ్నిప్రమాదాల నివారణ పై అవగాహన కార్యక్రమం నిర్వహించి కరపత్రములు పంపిణీ చేశారు. ఈ క్రమంలో సి.ఎం.ఆర్. షాపింగ్ మాల్స్‌లో సిబ్బందికి అగ్నిప్రమాదలపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు.

ఉచిత రక్తపరీక్ష శిబిరం....

అగ్నిమాపక వారోత్సవాలు ఆరో రోజు సందర్భంగా గుడివాడ అగ్నిమాపక కేంద్రం నందు స్టార్ ఫార్మసీ వారి స్టార్ డయాగ్నోస్టిక్స్ ఆధ్వర్యంలో ఉచిత రక్త పరీక్ష శిబిరము ఏర్పాటు చేయడమైనది. అగ్ని ప్రమాదాల్లో ఎదుర్కొంటున్న సిబ్బంది ఎక్కువగా ప్రోగ పీల్చడం వల్ల వారికి ముందస్తుగా ఎటువంటి అనారోగ్య సమస్యలు రాకూడదని ఉద్దేశంతో రక్త పరీక్షా శిబిరం ఏర్పాటు చేసినట్లు స్టార్ ఫార్మసీ వారు తెలిపారు.

ప్లాస్టిక్ వాడకం పై అవగాహన

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు మండలం గూడూరు గ్రామ పంచాయతీ నందు సర్పంచ్ లింగం. సులోచనరాణి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయబడిన స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా విచ్చేసిన గూడూరు మండల పరిషత్ అధ్యక్షులు సంఘ. మధుసూదనరావు ఈ కార్యక్ర మంలో పంచాయతీ పరిధిలో ప్లాస్టిక్ వాడకం నిషేధం, పాడై యున్న ఎలక్ట్రానిక్ వస్తువు లను పంచాయతీకి చేరవేయుటపై అవగాహన తదుపరి ప్రతిజ్ఞ, ర్యాలీ, మానవ హారం నిర్వహించడమైనది. సదరు కార్యక్రమంలో తహసీల్దార్ ఎంపీడీవో ఎం . వనజ , ఈవో పి ఆర్ డి. బి. రాజేశ్వరి, ఏపీఓ వి . సత్యప్రియ , ఏపిఎం యర్రంశెట్టి. రాజగోవింద్ , సి సి ఎస్ . కృష్టప్ప , సచివాలయ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది, డ్వాక్రా మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కాజలో సర్దార్ గౌతులచ్చన్న వర్ధంతి వేడుకలు

విశాలాంధ్ర - కూచిపూడి : మొవ్వమండలం కాజ గ్రామంలో శనివారం ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు, బడుగు బలహీన వర్గాల ఆదర్శప్రాయుడు డాక్టర్ సర్దార్ గౌతు లచ్చన్న 19వవర్ధంతి వేడుకలు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాజ సెంటర్లోని గౌతు లచ్చన్న విగ్రహానికి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ డాక్టర్ ఎన్టీ రామారావు విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో పామర్రు నియోజకవర్గ శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా, ఏపీఎస్ఆర్టీసీచైర్మన్, కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొనకళ్ళ నారాయణ రావు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర స్థాయి నాయకులు కొనకళ్ళ జగన్నాథరావు (బఃల్లయ్య), మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్ష కార్యదర్శులు లింగమనేని రామలింగేశ్వరరావు, వీరంకి తులసీదాస్, స్థానిక నాయకులు యార్లగడ్డ శ్రీనివాసరావు, తాతా నారాయణరావు, తాతినేని పూర్ణచంద్రరావు, నవీన్ రెడ్డి మురాల శ్రీనివాసరావు, మురాల కిషోర్, కాగిత నాంచారయ్యతదితరులు పాల్గొన్నారు.

ఈ-వ్యర్థాలు భావితరాల భవిష్యత్తుకు ముప్పు : ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

విశాలాంధ్ర - నందిగామ : ఈ - వ్యర్థాలతో భావితరాల భవిష్యత్తుకు తీరని ముప్పుగా మారుతుందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు . శనివారం నందిగామ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి,ఆర్డీవో బాలకృష్ణ మున్సిపల్ కమిషనర్ రమణబాబు అధికారులు, కూటమి నేతలతో కలిసి స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛభారత్ కార్యక్రమం ద్వారా ఎలక్ట్రానిక్ వ్యర్థాలు వల్ల కలిగే అనర్థాల కోసం ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఎలక్ట్రానిక్ వ్యర్థాలను సేకరించి వాటిని శాస్త్రీయంగా తొలగించడంపై ప్రజలకు అవగాహన కల్పించామని తెలిపారు . భావితరాల భవిష్యత్తులో ఈ వ్యర్థాలు పెనుముప్పును తెచ్చే అవకాశం ఉందని అన్నారు.

పరుచూరి విజయలక్ష్మికి సాంస్కృతిక సంస్థ లెజెండ్రీ బిరుదు

విశాలాంధ్ర - విజయవాడ కల్చరల్ : ఈస్టర్ పండగ పర్వదిన శుభాకాంక్షలు తెలుపుతూ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ పుట్టినరోజు శుభాకాంక్షలు వేడుకలలో ఎన్టీఆర్ ప్రణవి మ్యూజికల్ అకాడమీ రెండు రోజులు హనుమంతరాయ గ్రంథాలయ కళావేదికపై జరిగే సాంస్కృతిక కార్యక్రమాలలో మొదటి రోజు శనివారం మహానటి సావిత్రి కళాపీఠం వ్యవస్థాపక అధ్యక్షురాలు, ప్రతిష్ఠాత్మకమైన కార్యక్రమాలు నిర్వహించి నగర సాంస్కృతిక ఆడపడుచుగా ప్రత్యేకతను పొందిన డాక్టర్ పరుచూరి విజయలక్ష్మికి కల్చరల్ ఆర్గనైజేషన్ లెజెండ్రీ బిరుదును ప్రదానం చేసింది. ప్రణవి అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షుడు కారుమంచి రాజు నేతృత్వంలో అతిథులుగా నవనీతం సాంబశివరావు, బివి వీరభద్రరావు, డేవిడ్ రాజు, ఎం జోషి, ప్రసూన రామన్ తదితర ప్రముఖులు విజయలక్ష్మికి ఘన సన్మానం చేసి బిరుదు ప్రదానం చేశారు. విజయలక్ష్మి మాట్లాడుతూ అందరి సహకారంతోనే తన సంస్థ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించగలుగుతున్నానని, ఈ సత్కార గౌరవం సైనికులలా నిలబడిన ప్రతి ఒక్కరికి దక్కుతుందని వినమ్రంగా అన్నారు. అదే వేదికపై సుహాసిని, మల్లీశ్వరి, జయప్రభు, జయంతి చక్రవర్తి, యువి రత్నం, జి నిమ్మయ్య, శివశర్మ దంపతులు గానంతో జరిగిన సినీ సంగీత విభావరి శ్రోతలపై స్వరాల జల్లు కురిపిస్తూ హుషారు పరవళ్ళు తొక్కించింది.

చౌటపల్లిలో పరిసరాల పరిశుభ్రతపై ర్యాలీ

విశాలాంధ్ర – గుడివాడ : గుడివాడ మండలం చౌటపల్లి గ్రామంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్రలో భాగంగా ప్రతినెలలో మూడవ శనివారం గ్రంథాలయంలో పరిసరాల పరిశుభ్రత, వేస్ట్ మేనేజ్మెంట్ గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రమ్య, పంచాయతీ కార్యదర్శి వి.హరికృష్ణ, మరియు సచివాలయ సిబ్బంది, గ్రంథాలయ నిర్వాహకుడు జి.రత్నచంద్ర, సిబ్బంది వి రుక్మిణి తదితరులు పాల్గొన్నారు.

అనుబంధంతో మామిడి రైతుకు ఆసరా



- ప్రభుత్వం నుంచి అందని భరోసా

విశాలాంధ్ర - విస్సన్నపేట : ప్రకృతి వైపరీత్యాలు, తెగుళ్ల దాడితో కుదేలైన మామిడి రైతుకు అనుబంధ పరిశ్రమలు ఆసరాగా నిలుస్తున్నాయి. రాష్ట్రం లో ఆరుగాలం కష్టపడి పండించిన పంటను రోడ్డుపాలు చేసే పరిస్థితులు ఎదుర్కొంటున్న రైతన్నల నుంచి పంటను కొనుగోలు చేస్తూ, వారికి భరోసాగా నిలుస్తున్నాయి. రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధి దిశగా పలు ప్రకటనలు చేస్తున్న ప్రభుత్వం నుంచి మాత్రం అన్నదాతకు అండగా నిలుస్తున్న మామిడి అను బంధ పరిశ్రమలకు కనీస చేయూత కరవవుతోంది. ఎన్టీఆర్, కృష్ణా, ఏలూరు జిల్లాల్లోని సుమారు 1.5లక్షల హెక్టార్లలో పండుతున్న మామిడి పంట తోపాటు, పొరుగున ఉన్న ఖమ్మం జిల్లా నుంచి సైతం పెద్దఎత్తున మామిడి కొనుగోళ్లు, విక్రయా లకు విస్సన్నపేట కేంద్రంగా నిలుస్తోంది. నున్న మామిడి మార్కెట్‌ను మించి ప్రతి ఏటా ఈ ప్రాంతంలో మామిడి విక్రయాలు సాగుతున్నాయి. ఒకవైపు ఇతర రాష్ట్రా లకు ఎగుమతి చేసే వ్యాపారులు ఏర్పాటు చేసిన మండిలకు, ఈ ప్రాంతంలో అరకొరగా నిరుద్యోగవర్గాలు సొంత పెట్టుబడితో ఏర్పాటు చేసుకున్న అనుబంధ పరిశ్రమల నుంచి పోటీ ఏర్పడటంతో ఈ ప్రభావం రైతుకు చెల్లించే ధరపై ప్రభావం చూపుతోంది. మరో వైపు ప్రకృతి వైపరీత్యాలు ఎదురైన సందర్భాల్లో ఎగుమతులపై ఆధార పడిన మామిడి మండిలు కొనుగోళ్లను పూర్తిగా నిలిపివేస్తుండగా, అనుబంధ పరిశ్రమలు పంట కొనుగోళ్లపై దృష్టి సారించి, రైతులకు విక్రయ గ్యారంటీలు ఇస్తున్నాయి. ఇటీవల పలు జిల్లాల్లో ఈదురుగాలుల ప్రభావంతో పెద్దఎత్తున మామిడి పంట నేలరాలింది. అప్పటికే వాతావరణ అనను కూల పరిస్థితి పంట దిగుబడిపై ప్రభావం చూపటంతో కనీసం 30శాతం కూడా పంట దిగుబడి లేదని పలువురు రైతులు పేర్కొంటున్నారు.

ప్రభుత్వం ఏం చేసింది...

మామిడి పంట సాగు చేస్తున్న రైతులకు ప్రకృతి వైపరీత్యాల సమయంలో బీమా అండ ఉంటుందని భరోసా ఇచ్చి రూ. వేల రూపాయలతో వారిచే పంట బీమా చేయించారు. ప్రస్తుత పరిస్థితుల్లో జిల్లా యూనిట్‌గా ఉంటేనే (సదరు వైపరీత్యాలు జిల్లావ్యాప్తంగా ఉంటేనే) బీమా మొత్తం చెల్లింపు జరుగుతుందని అధికారులు పేర్కొంటున్నారు. పలు జిల్లాల్లో జిల్లావ్యాప్తంగా వాతావరణ పరిస్థితుల అనను కూల పరిస్థితుల కారణంగా తలెత్తిన తెగుళ్ల బెడద, తగ్గిన దిగుబడికి సైతం బీమా వర్తించదని పేర్కొంటున్నారు. నేల రాలిన పంటను కొనుగోలు చేసి ఆదుకుంటున్న అనుబంధ పరిశ్రమలకు ఎటువంటి ప్రోత్సాహం, రాయితీలు ఇచ్చేందుకు ఆసక్తి చూపటంలేదు. ఇప్పటికైనా ప్రకృతి కారణంగా తలెత్తిన తెగుళ్ళు, దిగుబడి తగ్గుదల, ఈదురు గాలుల కారణంగా నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

జెఇఇ-మెయిన్స్‌లో 'శారద విద్యా సంస్థల' అత్యుత్తమ ప్రతిభ

జెఇఇ-మెయిన్ ర్యాంకులు

ఎం. జయపాల్	సి.రాజేష్‌నాగసాయి	ఎ. దేవిశ్రీ ప్రియ	జి హరీష్ రాజు	యన్ వి నాగచరణ్
54	515	1783	2024	9693

విశాలాంధ్ర - విజయవాడ (ఎడ్యుకేషన్) : జెఇఇ-మెయిన్-2025 ప్రవేశ పరీక్ష ఫలితాలలో మొఘల్రాజపురంలోని శారద విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు వివిధ కేటగిరీలలో ఉత్తమ ర్యాంకులను సాధించారు. జాతీయస్థాయిలో యమ్ జయపాల్ (54), సి.రాజేష్ నాగసాయి (515), ఎ. దేవిశ్రీ ప్రియ (1783), జి హరీష్ రాజు (2024), యన్ వి నాగచరన్ (9693) ర్యాంకులను సాధించారు. తమ విద్యార్థులు జెఇఇ-మెయిన్ - 2025ప్రవేశ పరీక్షల్లో చక్కటి ప్రతిభ కనబరిచారని, తమ కళాశాల కేవలం డేస్కాలర్స్ విద్యార్థులతోనే ఉత్తమ ఫలితాలను సాధించగల్గిందని విద్యాసంస్థల ఛైర్మన్ డా? వై రమేష్ బాబు తెలిపారు. తమ విద్యాసంస్థలకు చెందిన 650 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా సుమారు. 350 మందికి పైగా విద్యార్థులు మంచి ర్యాంకులను సాధించారని అన్నారు. మేనేజింగ్ డైరెక్టర్ వై శారదాదేవి మాట్లాడుతూ, మా విద్యాసంస్థల్లో చక్కని ప్రణాళికలతో, మారుతున్న పాఠ్యాంశాలకు అనుగుణంగా అనుభవజ్ఞులైన అధ్యాపకుల బోధనలతో ఉత్తమ ఫలితాలు సాధించామని తెలిపారు. క్రమ శిక్షణ ఉత్తమ ఫలితాల సాధనే ధ్యేయంగా శారద విద్యాసంస్థలు పని చేస్తున్నాయని, సాంకేతిక పరిజ్ఞానాన్ని కూడా అందిస్తూ ఉత్తమ ఫలితాలు సాధించామని కళాశాల అడ్వైజర్ ఈ. యస్.ఆర్.కె ప్రసాద్ తెలిపారు. విద్యార్థులు వారి తల్లితండ్రులకు నిర్వహిస్తున్న అవగాహన సదస్సులు, మంచి భవిష్యత్తును రూపొందించడానికి ఉపయోగపడుతున్నాయని కళాశాల జి.యమ్ జి.వి.రావు అన్నారు. మరియు అధ్యాపకులు విద్యార్థులను అభినందించారు.

ఇంటింటికీ నీరు...ఏళ్ల తరబడి అందని తీరు

విశాలాంధ్ర - విస్సన్నపేట : జలజీవన్ మిషన్ కార్యక్రమం చేపట్టాం, ప్రతి ఇంటికీ తాగునీరు అందిస్తామని ఒకవైపు ప్రభుత్వం ప్రకటనలు ఇస్తున్నా, తమ వీధికి తాగునీరు ఎప్పటికి చేరుతుందని ఏళ్ల తరబడి వేచి చూస్తున్న ప్రజలు ప్రశ్నిస్తున్నారు. విస్సన్నపేట నూజివీడు రోడ్డులోని జూలూరి వారి వీధిలో గతంలో ప్రభుత్వం తాగునీటి పైపులైన్, కుళాయిలు ఏర్పాటు చేసింది. సుమారు నాలుగేళ్ల క్రితం జలజీవన్ మిషన్ అమలు చేస్తున్నామంటూ ఉన్న పైపులైన్‌లో మార్పులు చేపట్టినట్లు స్థానికులు తెలిపారు. నాటి నుంచి ఈ వీధిలో ఉన్న కుళాయిలకు నీరందటంలేదు, పంచాయతీ అధికారులకు పెద్ద మొత్తం నగదు చెల్లించి, ఇంట్లోకి పైపులైన్లు వేసుకున్నవారికీ నీరు లేదు. ప్రతి ఏటా తమ వద్ద నుంచి ముక్కు పిండి మరీ తాగునీటికి పన్నులు మాత్రం వసూ లు చేస్తున్నారని ఈ వీధిలోని మహిళలు వాపోయారు. తమకు నీరివ్వమని ఎన్ని సార్లు మొర పెట్టుకున్నా, ఫలితం లేకపోవటంతో గతంలో రోడ్డెక్కి ఆందోళన చేసినా, పాలకులు పట్టించుకున్న పాపాన పోలేదని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఏడాదిలో అయినా తమకు తాగునీరు అందేలా అధికారులు చొరవ తీసుకోవాలని వారు కోరుతున్నారు.

అగ్నిమాపకశాఖ అవగాహన ప్రదర్శన

విశాలాంధ్ర - విస్సన్నపేట టౌన్: అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా విస్సన్నపేట అగ్నిమాపకశాఖ శనివారం అవగాహన ప్రదర్శన నిర్వహించింది. స్థానిక క్లస్టర్ ఆరోగ్యకేంద్రం ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రమాదాల సమయంలో చేపట్టే చర్యలపై మాక్‌డ్రిల్ నిర్వహించి, ఈ సమయంలో సిబ్బంది వ్యవహరించాల్సిన ముందు జాగ్రత్త చర్యలను వివరించారు. కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.పావని, అగ్నిమాపక, వైద్యశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సర్క్యులేషన్ ప్లాన్ అప్రూవల్‌కు నోటిఫికేషన్ జారీ

విశాలాంధ్ర - గుడివాడ : గుడివాడ పురపాలక సంఘంలో సర్క్యులేషన్ ప్లాన్స్ (1) 3వ వార్డ్ (పార్ట్), 4వ వార్డ్, 5వ వార్డ్ (పార్ట్) పరిధిలోని బొమ్మరిల్లు థియేటర్ నార్త్ సైడ్ రోడ్, కాండ్ల రామయ్య వీధి, చిన్న శివాలయం స్ట్రీట్ ఈస్టర్న్ సైడ్ రోడ్, క్రాంతి ట్రాన్స్ఫర్డ్ రోడ్, ఓరియంటల్ ఇన్సూరెన్స్ ఆఫీస్ రోడ్, హెచ్.పి. గ్యాస్ కంపెనీ రోడ్, అర్దేపల్లి కాంప్లెక్స్ రోడ్, గౌరిశంకరపురం , శ్రీరాంపురం, (2) 8 వ వార్డ్, 9 వ వార్డ్, 10 వ వార్డ్ (పార్ట్), పరిధిలోని పెద్ద వీధి, స్కావేంజర్స్ కాలనీ, మార్కెట్ రోడ్డు(తూర్పు), సైదు, జైన్ టెంపుల్, పరవిద్యాశ్రమం రోడ్డు, కుమ్మరి చెరువు ఏరియాకు సంబంధించి సర్క్యులేషన్ ప్లాన్స్‌ను అప్రూవల్ చేయబడి నోటిఫికేషన్ జారీ చేసినట్లు మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాసరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సదరు నోటిఫికేషన్ పై ఏమైన అభ్యంతరములు ఉంటే గుడివాడ పురపాలక సంఘం వారికి రాత పూర్వకంగా గాని , ఈమెయిల్ (apusps@gmail.com) ద్వారా గాని ఏడు రోజుల్లో తెలియపరచాలని ఆయన కోరారు.

బీసీల అభ్యున్నతికి కృషి చేసిన మహోన్నత నాయకుడు "గౌతు లచ్చన్న"

విశాలాంధ్ర – గుడివాడ : బీసీల అభ్యున్నతికి కృషి చేసిన మహోన్నత నాయకుడు గౌతు లచ్చన్న అని ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ ఛైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు అన్నారు. శనివారం కీర్తిశేషులు గౌతు లచ్చన్న వర్ధంతి సందర్భంగా స్థానిక కాకర్ల వీధిలోని గౌతు లచ్చన్న విగ్రహానికి యలవర్తి శ్రీనివాసరావు నివాళులు అర్పించారు. బడుగు బలహీనవర్గాలు రాజకీయంగా, ఆర్థికంగా ఎదగాలని సంకల్పంతో వారి అభ్యున్నతి కోసం కృషి చేసిన మహోన్నత నాయకుడు గౌతు లచ్చన్న అని యలవర్తి అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు జగన్ మోహన్ రావు, వెనిగండ్ల రామకృష్ణ, దింట్యాల రాంబాబు, ఏరియా ఆసుపత్రి కమిటీ సభ్యులు మరీదు రోహిణి కుమారి, శొంఠి అయ్యప్ప, యార్లగడ్డ సుధారాణి, వసంతవాడ దుర్గారావు, కంచర్ల సుధాకర్, షణ్ముఖ రెడ్డి, దేవరపల్లి కోటి, షేక్ ఇబ్రహీం, మరీదు అరుణ, షేక్ సర్దార్, ఆదినారాయణ, నాగరాజు, ప్రభాకర్, జానీ షరీఫ్, రఫీ, కాగిత శివశంకర్, కోటయ్య, మెరుగుమాల రంగారావు, మురాళ్ళ బాలాజీ, బత్తిన భద్రాచలం, అల్లంపల్లి రమణ, వసంతవాడ దుర్గారావు, నారగాని శ్రీనివాస్, మురారి అరుణ కుమారి, అశ్విని కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నేషనల్స్‌లో ఎన్టీఆర్ స్టేడియం స్కేటింగ్ క్రీడాకారుల విజయం

విశాలాంధ్ర – గుడివాడ : ఈ నెల 11వ తేదీ నుండి 17వ తేదీ వరకు పంజాబ్ రాష్ట్రం, మొహాలీలో "2వ ఇంటర్ డిస్ట్రిక్ట్ ఓపెన్ నేషనల్ రోలర్ స్కేటింగ్ ఛాంపియన్షిప్-2025 పోటీలు జరిగాయి. ఈ పోటీలలో ఎన్టీఆర్ స్టేడియం స్కేటింగ్ క్రీడాకారులు పాల్గొని పతకాలు సాధించారు. కెడెట్ 7-11 బాలికల విభాగంలో వి.ఆషిత, కె. కారుణ్య శ్రీ, విష, కె. వైష్ణవి పాల్గొని కాంస్య పతకం సాధించారు. ఎన్.టి.ఆర్. స్టేడియం స్కేటింగ్ కోచ్ వి.రాజా శిక్షణలో ఈ క్రీడాకారులు విజయాన్ని సాధించారు. ఈ సందర్భంగా ఎన్.టి.ఆర్. స్టేడియం కమిటీ వైస్ ఛైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు , సంయుక్త కార్యదర్శి కిలారపు రంగ ప్రసాద్ విజయం సాధించిన క్రీడాకారులను అభినందించారు.

విశాలాంధ్ర

పౌష్టికాహారంతోనే ఆరోగ్యం మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణ కుమారి

విశాలాంధ్ర - నందిగామ : పౌష్టికాహారంతోనే సరైన ఆరోగ్యం బాలింత స్త్రీలకు లభిస్తుందని దాని ద్వారా పుట్టబోయే బిడ్డలకు సరైన ఆరోగ్యం లభిస్తుందని మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి అన్నారు శనివారం స్థానిక బాబు జగ్జీవన్ రావు కమ్యూనిటీ హాల్‌లో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పౌష్టికాహార పక్షోత్సవం కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఈవి రమణ బాబుతో కలిసి ఆమె పాల్గొన్నారు . ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పౌష్టికాహారం తీసుకోవడం వలన పొట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా పడతారని మంచి మేధాశక్తి కలిగి ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ, ఐసిడిఎస్ అధికారులు, అంగన్వాడి టీచర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నున్న గీతమందిరంలో మహా సంప్రోక్షణ కుంభాభిషేం ప్రారంభం

ఏర్పేడు పీఠం ఉత్తరాధికారి అసంఘానందగిరి స్వామి, పర్యవేక్షణలో ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-విజయవాడ (వన్ టౌన్): విజయవాడ రూరల్ మండలం నున్నలోని గీతామందిరం మహా సంప్రోక్షణ కుంభాభిషేకం కార్యక్రమాలు అత్యంత భక్తి శ్రద్దలతో శనివారం ప్రారంభమయ్యాయి. మూడు రోజులపాటు జరిగే ఈ కార్యక్రమాలను వైఖానస ఆగమానుసారం త్రయాహ్నిక దీక్షతో మహా సంప్రోక్షణ పూర్వక కుంభాభిషేకం కార్యక్రమాన్ని ప్రారంభించారు. తిరుపతి సమీపంలోని ఏర్పేడు పీఠం ఉత్తరాధికారి అసంఘానందగిరి స్వామి పర్యవేక్షణలో అర్చకస్వామి రొంపిచర్ల దత్తకుమార్ ఆధ్వర్యంలో వైదిక పండితులు గోపూజ, విష్వక్సేన, పుణ్యాహవాచన, పంచగవ్య ప్రాసన, ఋత్విక వరణం, అకల్మషహోమం, రక్షా బంధన హోమం, వాస్తు పూర్ణాహుతితో కుంభాభిషేకం ప్రారంభమైంది. గీతా మందిరంలో శ్రీకృష్ణ పరమాత్ముని విగ్రహం ప్రతిష్ఠించి పుష్కరకాలము పూర్తయి నందున ఈ మహా సంప్రోక్షణ కుంభాభిషేకం నిర్వహణకు గీతమందిర భక్త బృందం శ్రీకారం చుట్టింది. శ్రీ మహర్షి సద్గురు మలయాళ స్వామి వారి దివ్యాశీసులతో ఏర్పేడులోని శ్రీ వ్యాసాశ్రమ పీఠాధిపతి శ్రీ పరిపూర్ణానందగిరి స్వామి వారి ఆధ్వర్యంలో ఈ నెల 21వ తేదీ వరకు మహా సంప్రోక్షణ కుంభాభిషేక కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

నవోదయం 2.0 గ్రామాల్లో నాటుసారా నిర్మూలన



విశాలాంధ్ర బ్యూరో - మచిలీపట్నం : ఆంధ్ర ప్రదేశ్ ప్రతిష్ఠాత్మ కంగా నిర్వహిస్తున్న నవోదయం2.0 కార్యక్రమంలో భాగంగా విజయవాడ ఎన్ఫోర్స్‌మెంట్ సిఐ వెంకటేశ్వరమ్మ ఆధ్వర్యంలో శనివారం పెడనమండలం కోటవానిపాలెం డి.టి. గ్రామాల్లో నాటుసారా నిర్మూలన గురించి గ్రామ సభలు నిర్వహించి నాటుసారా రహిత గ్రామం లక్ష్యంగా చేస్తున్న వివిధ కార్యక్రమాల గురించి వివరించారు. ఎన్ఫోర్స్‌మెంట్ ఎస్ఐ ఎం. శేషయ్య, సిబ్బంది, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, రెవెన్యూ అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధి చంద్రబాబు నాయుడుతోనే సాధ్యం

విశాలాంధ్ర - విజయవాడ లబ్బీపేట : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమగ్ర అభివృద్ధి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాలనతోనే సాధ్యమని ప్రభుత్వ విప్, శాసనసభ్యులు బోండా ఉమామహేశ్వరరావు అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని గవర్నర్ పేటలో జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు గొర్రి శ్రీనివాస చక్రవర్తి ఆధ్వర్యంలో పేద మహిళలకు చీరలు, పండ్లు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు తొలుత సిఎం చంద్రబాబు నాయుడుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ మహిళలతో కలిసి కేకును కట్ చేసారు. అనంతరం చీరలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బోండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ దార్శనికుడు, మంచి విజన్ ఉన్న నాయకుడు నారా చంద్రబాబు నాయుడు అన్నారు. విద్యార్థి నాయకుడిగా రాజకీయాలలోకి ప్రవేశించి ఆంధ్ర రాష్ట్రానికి సుదీర్ఘకాలం ముఖ్యమంత్రి చేసిన నాయకుడు చంద్రబాబు అన్నారు. అనంతరం ఎన్టీఆర్ జిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడు గొర్రి శ్రీనివాస చక్రవర్తి మాట్లాడుతూ రాష్ట్ర విభజన అనంతరం నవ్యాంధ్రప్రదేశ్ రూపకల్పనలో చంద్రబాబు నాయుడు పాత్ర చిరస్మరణీయమన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం అభివృద్ధి పథంలో నడుస్తూ ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటూ ప్రజాదరణ ప్రభుత్వంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు డాక్టర్ విశ్వనాథ్, రవనమ్మ, జానకి, బాబూ రావు, హేమసుందర్ పాల్గొన్నారు.

జెఈఈ మెయిన్స్‌లో ఆకాష్ విద్యార్థుల ప్రతిభ

- 99.94 పర్సంటైల్‌తో వంశీ కృష్ణా రెడ్డి అగ్ర స్థానం.

విశాలాంధ్ర - విజయవాడ (వన్ టౌన్): జెఈఈ మెయిన్స్ పరీక్షా ఫలితాలలో ఆకాష్ విజయవాడ బ్రాంచ్ విద్యార్థులు 99శాతం కంటే ఎక్కువ పర్సంటైల్ సాధించారని కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ సిహెచ్ఎవిస్ నరేష్ తెలిపారు. బెంజ్ సర్కిల్ వద్ద ఉన్న ఆకాష్ సంస్థలో జెఈఈ మెయిన్స్ లో అద్భుత ఫలితాలు సాధించిన విద్యార్థులకు అభినందన సభ శనివారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజ యవాడ నగరానికి చెందిన సానేపల్లి వంశీకృష్ణా రెడ్డి 99. 94 శాతం సాధించి ప్రతిభ కనపరి చాడని అన్నారు. ఒక్క విజయవాడ బ్రాంచ్ నుండి మరో ఐదుగురు విద్యా ర్థులు 99శాతం కంటే ఎక్కువ సాధిం చారని అన్నారు. ఆకాష్ అందిస్తున్న కోర్సు, కరికులం వలన ప్రతి ఏటా జె ఈ ఈ మెయిన్స్‌లో అద్భుత ప్రతిభ కనపరిచారని అన్నారు. మధు సూదన రెడ్డి యేరువ , ఉజ్వల్ బాపన్న దొర, నిదేశ్ ఏమినేని, నితీశ్ రామ్ సుంకర, బొత్స గౌతమ్‌లు 99 శాతం పర్సంటైల్ సాధించారని తెలిపారు. దేశంలోనే అత్యంత ప్రతిష్ఠాత్మకమైన ప్రవేశ పరీక్షలలో ఒకటిగా గుర్తింపు పొందిన ఐఐ టీ - జె ఈ ఈ లో ఉత్తీర్ణత సాధించడమే లక్ష్యంగా పెట్టుకున్నమని ఇందులో భాగంగానే తమ సంస్థ అత్యధిక మంది విద్యార్థులకు ఐఐటీ లో సీటు సాధించే విధంగా కృషి చేస్తుందని అన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఘనంగా సత్కరించారు. సంస్థ చీఫ్ అకడమిక్ అండ్ బిజినెస్ హెడ్ ధీరజ్ కుమార్ మిశ్రా, స్టేట్ హెడ్ ఆర్. వి. నారాయణ మూర్తి, బ్రాంచ్ హెడ్ మహేంద్ర విద్యార్థులను అభినందించారు.

స్వచ్ఛాంధ్రాలో భాగస్వాములు కావాలి

విశాలాంధ్ర -పమిడిముక్కల: ప్రతి మూడవ శనివారం అన్ని ప్రభుత్వ కార్యాలయాలు పాఠశాలలు ఇతర సంస్థలు స్వచ్ఛతా కార్యక్రమం ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఎంపిడిఓ వెంకటేశ్వర రావు కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇ.వేస్ట్ పదార్థలైన ఎలక్ట్రానిక్స్, విద్యుత్ వైర్లు,డిస్పోజల్ కి సంబంధించిన పనికిరాని వస్తువులు కాలువలు చెరువులు లలో పారేయకుండా సమీప సచివాలయంలో అందచేయాలని తెలిపారు.

ఉల్లాసంగా రన్ ఫర్ జీసెస్

విశాలాంధ్ర - విజయవాడ ఎడ్యుకేషన్ : సిలువ మరణం ద్వారా పునరుత్థానుడైన యేసుక్రీస్తు సందేశం సమస్త మానవాళికి శాంతి సందేశం కావాలని విజయవాడ కేథలిక్ డయోసిస్ బిషప్ మోస్ట్ రెవ. బిషప్ తెలగతోటి జోసఫ్ రాజారావు, కృష్ణా, గోదావరి డయోసిస్ సియస్ఐ బిషప్ టి. జార్జికోర్నేలియస్ పిలుపునిచ్చారు. ఏపీ ఫెడరేషన్ ఆఫ్ తెలుగు చర్చెస్, నగర అన్ని క్రైస్తవ సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో శనివారం ఆర్సీయం బిషప్ జోసఫ్ రాజా రావు, మోన్సిన్యోర్ రెవ. ఫాదర్ ముప్పల ప్రసాద్, సియ స్ఐ బిషప్ కోర్నేలియస్, బేతేలు మిని స్ట్రీస్, బైబిల్ కాలేజి ప్రెసిడెంట్ అండ్ డైరెక్టర్ రెవ. పాస్టర్ సల్లూరి జయకుమార్ బాబు, రెవ. పాస్టర్ అల్లూరి విశ్వ ప్రసాద్ కన్వీనర్ ప్రవీణ్ శీలం పునరుత్థానుడైన క్రీస్తును స్వాగ తిస్తూ కాగడాలు వెలిగించి ఆనందో త్సాహాల మధ్య రన్ ఫర్ జీసస్ శాంతి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా బిషప్పు రాజారావు, కోర్నేలియస్ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా గుడ్ ఫ్రైడే, ఈస్టర్ పర్వది నాన్ని క్రైస్తవులు ఎంతో భక్తి విశ్వా సాలతో జరుకుం టున్నారని తెలిపారు. మోన్సిన్యోర్ రెవ. ఫాదర్ ముప్పల ప్రసాద్, ప్రెసిడెంట్ అండ్ డైరెక్టర్ రెవ. పాస్టర్ ఎస్. జయ కుమార్‌బాబు మాట్లాడుతూ క్రైస్తవ విశ్వాసుల ఐక్యతను చాటి చెప్పేందుకు 2011లో 30 సెంటర్లలో ప్రారంభమైన రన్ ఫర్ జీసెస్, నేడు 600 సెంటర్లకు విస్తరించి తెలుగు రాష్ట్రాలలో క్రైస్తవ ఐక్యతను చాటుతూ దిగ్విజయంగా నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో "రన్ ఫర్ జీసెస్" స్టేట్ కో-ఆర్డినేటర్ రెవ. పాస్టర్ బెల్లంకొండ శివాజీరాజు, కన్వీనర్ రెవ. పాస్టర్ ప్రవీణ్ శీలం, ఫెడరేషన్ ఆఫ్ తెలుగు చర్చెస్ ప్రతినిధులు ఫాదర్ యం. ముప్పల ప్రసాద్, డైరెక్టర్ పాస్టర్ ఎస్. జయకుమార్ బాబు, పాస్టర్ అల్లూరి విశ్వప్రసాద్, పాస్టర్ ఐ. కరుణానిధి, మాజీ డిప్యూటీ మేయర్ ఎస్. గ్రిటన్, కోరుకొండ అశోక్ కుమార్, పాస్టర్ బి. ఫిలోమిన్ స్వర్ణ పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దాలి : ఎస్పీ గంగాధర రావు

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : దేశంలోనే అత్యంత పరిశుభ్ర రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చి దిద్దాలనే లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు శనివారం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని జిల్లా ఎస్పీ ఆర్. గంగాధర రావు తెలిపారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కృష్ణాజిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీస్ అధికారులు, సిబ్బంది స్వచ్ఛత కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రతి నిత్యం ప్రజలు తమ సమస్యలతో పోలీస్ స్టేషన్‌కు వచ్చి వెళుతుంటారని వారు వచ్చే ప్రదేశం ఆహ్లాదకరంగా ఉన్నపుడు వారి సమస్య సగం పరిష్కారమైన ఆలోచన వస్తుందని, సిబ్బంది విధులు నిర్వహించే ప్రదేశాన్ని పరిశుభ్రంగా ఉంచుకుంటే పని వత్తిడి తగ్గడమే కాకుండా మరింత ఉత్తేజంతో విధులు నిర్వహిస్తారని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా సబ్ డివిజన్ కార్యాలయాలు, సర్కిల్ కార్యాలయాలు, పోలీస్ స్టేషన్ ఆవరణలను శుభ్రపరచి మొక్కలను నాటారు.

గురుకుల పాఠశాలలో ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర - జగ్గయ్యపేట : స్థానిక బలుసుపాడు రోడ్డులో ఉన్న డాక్టర్. బి. ఆర్. అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో జయప్రద ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా ఉచిత నేత్ర, డెంటల్, జనరల్ మెడిసిన్ బ్లడ్ టెస్ట్ వైద్యశిబిరం నిర్వహించి 500 మంది విద్యార్థినిలకు టెస్ట్ లు శంకర్ నేత్రాలయం, రోటరీ క్లబ్ అమరావతి వైద్య బృందం వారిచే పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికీ మందులు, కళ్ళజోళ్ళు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జయప్రద ఫౌండేషన్ చైర్మన్, రాజకీయ కార్యదర్శి టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు తొండపు దశరధ జనార్ధన్, మాజీ మంత్రి ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నెట్టెం రఘురామ్, జగ్గయ్యపేట నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) జయప్రద ఫౌండేషన్ సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

పెదఓగిరాలలో 15 లక్షలు, 30 కాసుల నగలు చోరీ

విశాలాంధ్ర - ఉయ్యూరు : మండలంలోని పెదవిరాల గ్రామంలో శుక్రవారం రాత్రి జరిగిన చోరీలో రూ.15 లక్షల నగదు , 10కాసుల బంగారాన్ని దొంగలు దోచుకున్నారు రూరల్ పోలీసులు కథనం ప్రకారం గ్రామానికి చెందిన మర్రెడ్డి మాధవి స్థలం రిజిస్ట్రేషన్ నిమిత్తం రూ.15 లక్షల నగదులు తీసుకొచ్చి ఇంట్లో బీరు వాలో ఉంచి, రాత్రిపూట ఆరు బయట నిద్రిస్తుండగా బీరువా పగలగొట్టి చోరీ జరిగినట్లు చెబుతున్నారు. దీంతోపాటు 10 కాసుల బంగారం కూడా చోరీ గురైనట్లు తెలిపారు. అలాగే పక్క ఇంట్లోని ద్విచక్ర వాహనం కూడా చోరీ గురైంది. డాగ్ స్క్వాడ్ క్లూస్ టీమ్‌లు శనివారం సంఘటన స్థలాన్ని పరిశీలించాయి. గన్నవరం డిఎస్పి చలసాని శ్రీనివాస్, సిఐ మురళీకృష్ణతో పాటు పలువురు పోలీసు అధికారులు సంఘటనా స్థలాన్ని సందర్శించి దర్యాప్తు చేస్తున్నారు.

విలువలు ఉన్న రాజకీయవేత్త లచ్చన్న

విశాలాంధ్ర - ఉయ్యూరు : విలువలతో కూడిన రాజకీయాలు చేసిన సర్దార్ గౌతు లచ్చన్న నేటితరం నాయకులకు ఆదర్శనీయమని పలువురు వక్తలు కొనియాడారు. గౌతు లచ్చన్న 19వ వర్ధంతిని శనివారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు జంపాన గురునాథం, లచ్చన్న సేవా సమితి అధ్యక్షులు కాగిత కొండ పాల్గొన్నారు.

నిమ్మలకు రవీంద్ర శుభాకాంక్షలు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గుంటూరు పశ్చిమ నియోజకవర్గం అశోక్ నగర్‌లో ఉన్న కోవెలమూడి రవీంద్ర కార్యాలయంలో జనసేన నాయకులు, 18వ డివిజన్ కార్పొరేటర్ నిమ్మల వెంకటర రమణ పుట్టినరోజు వేడుకలు టీడీపీ జోన్-5 ఇన్‌ఛార్జ్ కోవెలమూడి రవీంద్ర (నాని) ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రవీంద్ర కేక్ కట్ చేసి నిమ్మల వెంకట రమణకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. 35వ డివిజన్ కార్పొరేటర్ ఈరంటీ వరప్రసాద్, రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి కసుకుర్తి హనుమంతరావు, గుంటూరు పార్లమెంట్ టీడీపీ మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ రుస్తుం బాబు, 33వ డివిజన్ అధ్యక్షులు పోపూరి నరేంద్ర, టీఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మన్నవ వంశీ, కన్నెగంటి బాలు, జనసేన నాయకులు యర్రగోపుల జయదీప్, చెన్నుపాటి ఈశ్వర్, రేజేటి రామకృష్ణ, ఖర్జూర శ్రీను తదితరులు ఉన్నారు.

పోషకాహారం తప్పనిసరి: పరిమళ

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : పశ్చిమ సెక్టార్-1 పరిధిలోని నేతాజీ నగర్ జోసెఫ్ కాలనీలో ఉన్న అంగన్వాడీ కేంద్రంలోని పోషణ్ పక్వాడాలో అంగన్వాడీ కార్యకర్తలు, విద్యార్థులకు అవగాహన కార్యక్రమం శనివారం జరిగింది. ఈ సందర్భంగా కేవీపీ కాలనీలోని అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ వైద్యులు డాక్టర్ కె.పరిమళ మాట్లాడుతూ ఆరోగ్యానికి పోషకాహారం అవసరమన్నారు. ప్రజల్లో పోషకాహారంపై అవగాహన కల్పన, బాలలలో పోషక లోపాలను తగ్గించడమే లక్ష్యంగా 7వ పోషణ్ పక్వాడా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఐసీడీఎస్ సూపర్ వైజర్ బి.జ్యోతి, కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ అధికారులు సీహెచ్.కోటేశ్వరరావు, డి.సత్య శివప్రసాద్ పాల్గొని కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. అనంతరం ప్రతిజ్ఞ, ప్రదర్శన నిర్వహించారు.

సర్దార్ గౌతు లచ్చన్న వర్ధంతి

విశాలాంధ్ర-పెదకాకాని : స్వాతంత్ర్య సమరయోధుడు దేశంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ తరువాత సర్దార్ అనే గౌరవం పొందిన ఏకైక వ్యక్తి, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి సర్దార్ గౌతు లచ్చన్న 19వ వర్ధంతి సందర్భంగా పెదకాకాని మండలం టీడీపీ ఆధ్వర్యంలో లచ్చన్న చిత్ర పటానికి, కాకాని సెంటర్లో ఉన్న లచ్చన్న విగ్రహానికి పూలమాలలు లేసి ఘన నివాళులర్పించినారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పార్టీ రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గం, మండలం, గ్రామ నాయకులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వార్డు నెంబర్లు, పార్టీ అనుబంధ కమిటీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ఇసుక సరఫరా ప్రారంభం

విశాలాంధ్ర-తాడేపల్లి: మండలంలోని గుండిమెడ క్వారీ నుంచి ఇసుక సరఫరా ఆదివారం నుంచి ప్రారంభం కానుందని జితిన్ మినరల్స్ నిర్వాహకులు శనివారం తెలియజేశారు. ఇసుక సరఫరా పారదర్శకంగా అమలు చేసి ప్రజలకు ఇసుకను అందిస్తామన్నారు. వాహన సామర్థ్యాన్ని బట్టి ధరలు ఉంటాయని తెలిపారు. ఆన్‌లైన్ ద్వారా బుకింగ్ చేసుకున్న వారికి తొలి ప్రాధాన్యత ఉంటుందని జితిన్ మినరల్స్ నిర్వాహకులు తెలియజేశారు.

జర్నలిజం పవిత్రమైన వృత్తి: అనూష

ఉత్తమ జర్నలిస్టు అవార్డు గ్రహీతలకు ఘన సత్కారం

విశాలాంధ్ర-మంగళగిరి : జర్నలిజం పవిత్రమైన వృత్తి అని ఇందిరానగర్ యూపీహెచ్‌సీ వైద్యాధికారిణి డాక్టర్ పి.అనూష అన్నారు. జర్నలిస్టులు నిత్యం ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటూ సమాజాభివృద్ధికి బాట వేస్తున్నారని తెలిపారు. ఇటీవల ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో ఉత్తమ జర్నలిస్టులుగా ఎంపికై సుప్రీంకోర్టు 48వ ప్రధాన న్యాయమూర్తి ఎన్వీ రమణ చేతుల మీదుగా బాపనపల్లి శ్రీనివాసరావు, బత్తుల సాంబశివరావు (సాంబ)లు అవార్డులు అందుకున్నారు. ఈ సందర్భంగా అభినందనలు తెలియజేస్తూ డాక్టర్ అనూష, మలేరియా మంగళగిరి సబ్ యూనిట్ అధికారి ఎ.శ్రీమన్నారాయణ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం గణపతి నగర్‌లో ఉన్న ఇందిరానగర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వారికి పూలమాలలు వేసి, శాలువాలతో సత్కరించి పూల మొక్కలు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ అనూష మాట్లాడుతూ జర్నలిస్టుల కృషి వలన సమాజంలో అనేక సమస్యలు పరిష్కారం అవుతున్నాయని అన్నారు. జర్నలిస్టులు ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ ప్రజలకు విశేషమైన సేవలందిస్తున్నారని, ఇందిరానగర్ అర్బన్ ఆరోగ్య కేంద్రం సేవలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకు వెళ్ళటంలో పలువురు జర్నలిస్టులతో పాటు బాపనపల్లి శ్రీనివాసరావు, బత్తుల సాంబశివరావుల పాత్ర వెల కట్టలేనిదని కొనియాడారు. ప్రజల మన్ననలను మరింతగా పొందుతూ, భవిష్యత్తులో మరిన్ని అవార్డులను అందుకోవాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. మలేరియా సబ్ యూనిట్ అధికారి డాక్టర్ శ్రీమన్నారాయణ మాట్లాడుతూ సమాజాన్ని మేలుకొలిపే వృత్తి జర్నలిజం అని, జర్నలిజంలో కొనసాగాలంటే ఎంతో త్యాగం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. నిస్వార్థంగా సేవలందిస్తున్న జర్నలిస్టులకు అవార్డులు రావడం సంతోషించదగ్గ విషయమని,అవార్డులు అందుకున్న జర్నలిస్టులకు మలేరియా సబ్ యూనిట్ తరపున అభినందనలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. భవిష్యత్తులో ప్రజలకు కలం ద్వారా మరిన్ని సేవలందిస్తూ, ఎన్నో అవార్డులను అందుకోవాలని కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ నర్సులు వర లక్ష్మీ, జ్యోతి, ల్యాబ్ టెక్నీషియన్ దిల్ షా, ఎల్‌జీఎస్ ఇమ్రాన్, మలేరియా సూపర్వైజర్ టి. సైదులు, సాగర్, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాసరావు, ఆరోగ్య కేంద్రం ఏఎన్ఎంలు, ఆశాలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికి టీడీపీ సభ్యత్వ కార్డులు పంపిణీ

విశాలాంధ్ర-దుగ్గిరాల: మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు టీడీపీ సభ్య త్వం ఐడి కార్డులను దుగ్గిరాల టీడీపీ ఆధ్వర్యంలో శనివారం పంపిణీ చేశారు. ఎస్సీ కాలనీ పరిధిలో సభ్యత్వం చేసుకున్న కార్యకర్తల ఇంటికి వెళ్లి కార్డులు పంపిణీ చేశారు. టీడీపీ సభ్యత్వం వల్ల కలిగే ప్రయోజనాలను కార్యకర్తలకు వివరించారు. ఈ సందర్భంగా తెలుగు యువత నాయకులు మాట్లాడుతూ గతంలో టీడీపీ కార్యకర్తకు రెండు లక్షల ఉండే భీమా ఇప్పుడు 5 లక్షలకు పెరిగిందన్నారు. రాష్ట్రంలో సభ్యత్వ నమోదులో మంగళగిరి నియోజకవర్గం 8వ స్థానంలో నిలిచిందని చెప్పారు. బడుగు, బలహీన వర్గాల అభివృద్ధే ధ్యేయంగా ఆవిర్భవించిన టీడీపీ అన్న ఎన్టీఆర్ ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తోందని చెప్పారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ఒక పక్క పార్టీ బలోపేతం కావటంతో పాటు మరో పక్క రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోతోందన్నారు. ఈ కార్యక్రమంలో 272 వ బూత్ ఇన్‌చార్జ్ టీడీపీ నాయకులు తెలుగు యువత నక్క చిరంజీవి, దాసరి బాబురావు, పేర్లు వంశి, నాయుడు శశిధర్, కంచర్ల గోపాల్, యం ప్రవీణ్, కె రాము, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర

విశాలాంధ్ర-దుగ్గిరాల: మండల పరిధిలోని గ్రామాలలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ముందుగా పంచాయతీ కార్యాలయం వద్ద ఉన్న ఈ వేస్టేజ్ కలెక్షన్ సెంటర్‌ను ప్రారంభించారు. అనంతరం కార్యాలయం నుంచి పోలీస్ స్టేషన్ మీదగా శివాలయం సెంటర్ వరకు ర్యాలీని జరిపారు. గ్రామంలో ఉన్న దుకాణాల వద్దకు వెళ్లి పాడైన ఎలక్ట్రానిక్స్ పరికరాలను సేకరించి, వ్యర్థాలపై అవగాహన కల్పించారు. తదుపరి మానవహారం ఏర్పాటు చేసి ప్రతిజ్ఞ నిర్వహించారు. ఎండ తీవ్రత కావడంతో మజ్జిగను పంపిణీ చేశారు. ఎంపీపీ షేక్ జబీన్, ఎంపీడీవో ఏ శ్రీనివాసరావు, తహసిల్దార్ ఐ. సునీత,డిప్యూటీ ఎంపీడీవో కే. జవహర్లాల్ నెహ్రూ,రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి గూడూరు వెంకటరావు, బీజేపీ జిల్లా నాయకులు చుండూరు ఉమామహేశ్వరరావు కాజా భాస్కరరావు, సర్పంచ్ బాణావత్ కుషీబాయి, ఏఎన్ఎంలు అంగన్వాడీ కార్యకర్తలు, పారిశుద్ధ్య కార్మికులు, విద్యార్థులు పాల్గొన్నారు.

తెనాలిలో స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర

విశాలాంధ్ర-తెనాలి : ప్రభుత్వ వైద్యశాలలో జిల్లా వైద్యశాల మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ సౌభాగ్యవాణి ఆధ్వర్యంలో శనివారం స్వర్ణాంధ్ర - స్వచ్ఛంధ్రా అవగాహన జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుత వేసవి కాలంలో వడదెబ్బ నుండి ఎలా తప్పించుకోవాలి, వేసవిలో ప్రజలు ఎలాంటి జాగ్రత్తలు పాటించాలి, ప్లాస్టిక్ ఉత్పత్తులను ఉపయోగించడం వలన కలిగే దుష్ఫలితాలను మరియు ఎలక్ట్రానిక్ వేస్ట్‌ను ఎలా డిస్పోస్ చేయ్యాలి, పరిసరాల పరిశుభ్రత, మొక్కలు నాటే కార్యక్రమం తదితర విషయాల గురించి అవగాహన కల్పించారు. నర్సింగ్ విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణపై ప్రదర్శన నిర్వహించారు. అనంతరం వైద్యశాల ఆవరణలో నిర్వహిస్తున్న క్యాంటిన్ పరిశుభ్రత ఎలా పాటిస్తున్నారో తనిఖీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ సురేష్, డాక్టర్ వినీల్, నర్సింగ్ సూపరింటెండెంట్ రాజేశ్వరి, వైద్యశాల సిబ్బంది పాల్గొన్నారు.

ఇ-వ్యర్థాల నిర్మూలన కార్యక్రమం

విశాలాంధ్ర-తెనాలి : పురపాలక సంఘం ఆధ్వర్యంలో శనివారం ఇ-వ్యర్థాలు అనే నినాదంతో స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమం జరిగింది. అన్ని శాఖల సమన్వ యంతో పట్టణములోని దుకాణ సముదాయముల వారు తమ వద్ద పాడైపోయిన కంప్యూటర్ పరికరాలు, మొబైల్స్, కేబుల్స్, బల్బులు, బ్యాటరీలు, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులు అన్ని పురపాలక సంఘం వారు శివాజీ చౌక్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన స్టాల్ నందు అందజేశారు. ఈ సందర్భంగా సబ్‌కలెక్టర్ సంజనా సింహ మాట్లాడుతూ ఇ-వ్యర్థాలు మొత్తము సుమారు 11.5 టన్నుల వ్యర్థాలను సేకరించారన్నారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక, మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న, వైస్ ఛైర్‌పర్సన్లు, కౌన్సిలర్లు, మండల తహశీల్దార్, మండల విద్యాధికారి, అధికారులు పాల్గొన్నారు.

రాజధానిలో స్వచ్ఛాంధ్ర-స్వచ్ఛ దివస్ ర్యాలీ

విశాలాంధ్ర-తుళ్ళూరు : రాజధాని అమరావతి పరిధిలోని వెలగపూడి, తుళ్లూరు, వెంకటపాలెం, మందడం, రాయపూడి పెదపరిమి తదితర గ్రామాల్లో శనివారం 'స్వచ్ఛంద్ర-స్వచ్ఛ దివస్' ర్యాలీలు జరిగాయి. వెలగపూడిలో నిర్వహించిన ర్యాలీలో సిఆర్‌డిఏ కమిషనర్ కె.కన్నబాబు పాల్గొన్నారు. వెంకటపాలెం, మందడంలో టిడ్కో గృహ సముదాయాలు, ఈ-హెల్త్ సెంటర్లు, అంగన్వాడీ కేంద్రాలను ఆయన పరిశీలించారు. వెంకటపాలెంలో పారిశుద్ధ్య కార్మికులతో మాట్లాడారు. తడి, పొడి చెత్తే కాకుండా ఎలక్ట్రానిక్ వ్యర్థాలను సేకరించి రీ సైకిల్ చేసేలా ప్రభుత్వం చర్యలు తీసు కుంటుందని కమిషనర్ చెప్పారు. డిసిడివో బి.శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి అబ్దుల్ రాజాక్ పాల్గొన్నారు. పెదపరిమిలో ఈ-వేస్ట్ సేకరణ కేంద్రాన్ని డీఎల్‌పివో కె.శ్రీనివాసరావు ప్రారంభించారు. గ్రామ సభ నిర్వహించి ఈ-వేస్ట్ కేంద్రాల గురించి అవగాహన కల్పించారు. ఎంపిడివో కానూరి శిల్పా డస్ట్‌బిన్‌లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారి డేవిడ్ ప్రభాకర్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు, డ్వాక్రా, సచివాలయ సిబ్బంది, అంగన్వాడీలు పాల్గొన్నారు.

ఆయుర్వేద వైద్య శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గోరంట్ల అన్నపూర్ణ నగర్‌లో వేంచేసి యున్న శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో శనివారం నిర్వహించిన 'ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరానికి' విశేష స్పందన లభించిందని ప్రముఖ కేరళ ఆయుర్వేద వైద్య నిపుణులు డాక్టర్ కొండా వేంకటేశ్వర్లు పేర్కొన్నారు. 300 మంది వైద్య శిబిరాన్ని ఉపయోగించుకున్నారు. వాత నెప్పులతో బాధపడుతున్న వారికి పంచకర్మ థెరపిస్ట్‌లచే అభ్యంగము అక్కడే చేశారు. లక్ష రూపాయల విలువ గల మందులు ఉచితంగా అందజేశారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు గజవల్లి శివన్నారాయణ, గోరంట్ల మాజీ సర్పంచ్ యర్రంశెట్టి వేణుగోపాల్, సతీష్, ఆంజనేయులు వైద్య శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడుతూ ఆయుర్వేద వైద్యం సనాతనమైం దన్నారు. అనేక దీర్ఘకాలిక వ్యాధులకు ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ లేకుండా అద్భుతంగా పని చేస్తుందని వారు వెల్లడించారు. డాక్టర్ కొండా వేంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆయుర్వేద వైద్యం కోసం కేరళ వెళ్ళవలసిన అవసరం లేకుండా అన్ని సదుపాయాలతో కూడిన 120 పడకల గల ఆయుర్వేద హాస్పిటల్‌ను గుంటూరులో స్థాపించినట్లు పేర్కొన్నారు. ఈ వైద్య శిబిరంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ భాను కశ్యప్, డాక్టర్ మోనిక, డాక్టర్ రాహుల్ చంద్ర, మేనేజర్ మల్లేశ్వరి, పంచకర్మ థెరపిస్టులు పాల్గొన్నారు.

సమాజ నిర్మాణంలో భాగస్వాములవ్వాలి

విశాలాంధ్ర-తాడేపల్లి: యువతీ యువకులు సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని తాడేపల్లి సిఐ బత్తుల కళ్యాణ్ రాజు కోరారు. శనివారం తాడేపల్లి పట్టణంలోని బ్రహ్మానందపురం యువకులతో ఆయన ముఖాముఖి మాట్లాడారు. యువత సన్మార్గంలో పయనించాలని ఆకాంక్షించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు ఎవరు పాల్పడిన తమకు సమాచారం ఇవ్వాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచబడతాయని చెప్పారు.

విద్యా సామాగ్రి అందజేత

విశాలాంధ్ర–చిలకలూరిపేట: విద్య తోనే బంగారు భవి ష్యత్తు సాధ్యమవుతుందని, విద్యార్థి దశనుంచే లక్ష్యాన్ని ఎంచుకొని ఆ దిశగా పట్టుదలతో కృషి చేయాలని ఇన్నర్‌వీల్ క్లబ్ ఆఫ్ చిలకలూరిపేట అధ్యక్షురాలు గట్టు సరోజిని అన్నారు. శనివారం క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక పండరిపురం కృష్ణ నగర్ 3వ లైన్‌లో ఉన్న సీహెచ్‌వీఆర్ మునిసిపల్ ప్రాథమిక పాఠశాలలో హ్యాపీ స్కూలు కార్యక్రమంలో భాగంగా క్లబ్ సభ్యులు టి లలిత, దండా రమాదేవి అందించిన ఆర్థిక సహకారంతో రూ. 8వేల విలువ చేసే పుస్తకాలు, విద్యాసామాగ్రి, స్వీట్ బాక్సులు అందజేశారు. కార్యక్రమంలో ఇన్నర్‌వీల్ క్లబ్ కార్యదర్శి నార్నే జయలక్ష్మి ,సభ్యులు, దయామయి ,బచ్చు సీతా రత్నం ,స్కూలు హెచ్ ఎం విజయా రామ , పాఠశాల ఉపాధ్యాయుడు చిట్టిబాబు ,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

గ్రీన్ ముటుకూరుగా అభివృద్ధి

విశాలాంధ్ర–దుర్గి: ప్రజాప్రతినిధులు, ప్రజల భాగస్వామ్యంతో మరింత అభివృద్ధి పథంలో క్లీన్, గ్రీన్ ముటుకూరుగా అభివృద్ధి చేసుకుందామని మండల పంచాయతీల విస్తరణాధికారి పిహెచ్ సత్యప్రసాద్ పిలుపు నిచ్చారు. స్వర్ణాంధ్ర–స్వచ్ఛాంధ్రలో భాగంగా ప్రతి నెల 3వ శనివారం ఈ–వేస్ట్ సేకరణపై శనివారం అవగాహన కల్పించారు. దీనిలో భాగంగా మీ ఇంటిలో ఉన్న చెత్తను ప్రతిరోజు వీధిలోకి వచ్చిన చెత్త బండిలో వేయాలని మైక్ ప్రచారం విస్తృతంగా చేసి ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు, అధికారులు మానవహారంగా స్వచ్ఛ గ్రామానికి అందరం తోడ్పడతామని ప్రతిజ్ఞ చేశారు. తొలత గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. సర్పంచి దొండపాటి చెన్నయ్య, గ్రామస్తులు, సెక్రటరీ వై.వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

రైలు ఢీకొని ప్రయాణికుడి మృతి

విశాలాంధ్ర – దాచేపల్లి : ప్రమాదవశాత్తు రైలు ఢీకొని ఓ ప్రయాణికుడు మృతి చెందిన ఘటన శనివారం నడికుడి జంక్షన్‌లో చోటు చేసుకుంది. దాచేపల్లి మండలం సారంగపల్లి అగ్రహారం గ్రామానికి చెందిన సంపతి రాజశేఖర్ (21) గుంటూరు వెళ్ళడానికి టికెట్ తీసుకొని ప్లాట్ ఫాంపై ఉన్నాడు. ఈ లోపు ఇతర పనుల నిమిత్తం ప్లాట్ ఫాం దిగాడు. అంతలో రైలొచ్చి ఢీకొంది. అక్కడికక్కడే మృతి చెందాడు. పంచనామా నిమిత్తం మృతదేహాన్ని గురజాల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసినట్లు జీఆర్పీ ఎస్సై రోశయ్య చెప్పారు.

వ్యర్థాలు సేకరించిన అధికారులు

విశాలాంధ్ర–యడ్లపాడు: స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా 'ఈ–వేస్ట్' తొలగింపు చర్యలు శనివారం గ్రామాల్లో చేపట్టారు. గృహాల్లో పాడైపోయిన ఎలక్ట్రానిక్ వస్తువుల వ్యర్థాల వలన కలిగే నష్టాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. మండల ప్రత్యేక అధికారి బాలసుబ్రమణ్యం, ఎంపీడీవో బి.హేమలతాదేవి, ఈవోపీఆర్డీ షేక్ జాకీర్‌హుస్సేన్ చెంఘీజ్‌ఖాన్‌పేట గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈవేస్ట్ సేకరణ కేంద్రం ప్రత్యేక కౌంటర్‌ను యడ్లపాడులో ఏర్పాటు చేశారు. అన్ని పంచాయతీలలో గృహాలకు వెళ్లి సేకరించిన ఎలక్ట్రానిక్ వ్యర్థాలు 80 కేజీలు ఈ%–%వేస్ట్ కేంద్రానికి అప్పగించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీల్లో ప్రజాప్రతినిధులు, గ్రామస్థాయి అధికారులు సమన్వయంతో ర్యాలీలు, అవగాహన సభలు నిర్వహించి ఈ%–%వ్యర్థాలతో కలిగే నష్టాలు, స్వచ్ఛతపై ప్రజలకు అవగాహన పెంచాలని కోరారు

బాధ్యత విస్మరించి కుంటిసాకులు చెప్పకండి : ప్రత్తిపాటి

విశాలాంధ్ర–చిలకలూరిపేట: కూటమి ప్రభుత్వ పాలనలో తాను ఎమ్మెల్యేగా ఉండగా నియోజకవర్గంలో తాగునీటి, పారిశుధ్య సమస్యలతో ప్రజలు బాధపడటమేంటని, సమస్యల్ని ఒక్కరోజులో పరిష్కరించి మీరే దగ్గరుండి వారి స్పందన నాకు తెలిసేలా చేయాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆగ్రహం వ్యక్తంచేశారు. స్వచ్ఛాంధ్ర, స్వచ్ఛదివస్ కార్యక్రమంలో భాగంగా శనివారం పట్టణంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ప్రజలతో కలిసి శుభ్రత–స్వచ్ఛత ఆవశ్యకత ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం ప్రజలు తన దృష్టికి తీసుకొచ్చిన సమస్యలపై ఆయన వారి సమక్షంలోనే యంత్రాంగాన్ని ప్రశ్నించారు. తాగునీటి, పారిశుధ్య సమస్యల్ని కూడా పరిష్కరించకపోతే ఎలాగని, క్షేత్రస్థాయిలో పర్యటించి ఏం జరుగుతుందో తెలుసుకోవాలని, నిర్లక్ష్యంగా వ్యవహరించే సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్‌ను ప్రత్తిపాటి ఆదేశించారు. తాగునీటి సరఫరాలో తలెత్తే సమస్యల్ని పరిష్కరించి, ప్రజలకు సకాలంలో స్వచ్ఛమైన తాగునీరు అందేలా చూడాల్సిన బాధ్యత సంబంధిత అధికారులదేనని మాజీమంత్రి తేల్చిచెప్పారు. తొలుత ప్రజలతో స్వచ్ఛత–శుభ్రత ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి, డి.ఈ రహీం, బీజేపీ నాయకులు జయ రామిరెడ్డి, టీడీపీ నాయకులు నెల్లూరి సదా శివరావు, మద్దుమాల రవి, కందుల రమణ, మురకొండ మల్లి బాబు, కాన్సిలర్లు, నాయకులు, తెలుగు మహిళా నాయకులు, కార్యకర్తలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు మొక్కలను పెంచాలి

విశాలాంధ్ర–చిలకలూరిపేట: మొక్కలు నాటి, వాటి సరంక్షణ బాధ్యతను విద్యార్థులు స్వీకరించాలని ఎంఈవో ఎ.శ్రీనివాసరావు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణాంధ్రప్రదేశ్ విజన్ 2047లో భాగంగా ప్రతినెల మూడవ శనివారం స్వచ్ఛత వారంగా నిర్వహించాలని నిర్ణయించారు. అందులో భాగంగా శనివారం చిలకలూరిపేట పట్టణంలోని డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయులు విద్యార్థులు విద్యార్థులతో స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించారు ఈ సందర్భంగా చిలకలూరిపేట ఆయన మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని, ప్లాస్టిక్‌ని నిషేధించాలని కాలువల్లో చెత్త వేయరాదని సూచించారు. అనంతరం మధ్యాహ్నం భోజనం రిజిస్టర్లు రికార్డులు చూసి సంతృప్తిని వ్యక్తం చేశారు. పాఠశాల హెచ్ఎం కె సుధా, ఉపాధ్యాయులు పోటు శ్రీనివాసరావు,యన్ అంజమ్మ. ఐఆర్‌టి టీచర్లు కే విశ్వప్రసాద్, ఎం అప్పారావు. పేరెంట్స్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

స్వామివారికి నంబూరు శంకర్రావు పూజలు

విశాలాంధ్ర–అమరావతి: ఎండ్రాయి గ్రామంలో నూతనంగా ప్రతిష్ఠించిన వేణుగోపాల స్వామి దేవాలయాన్ని శనివారం పెదకూరపాడు మాజీ శాసన సభ్యులు నంబూరు శంకర్రావు సందర్శించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మండల పరిధిలోని వైకుంఠపురం గ్రామంలో గుబ్బా వెంకటేశ్వర్లు నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. అత్తలూరు గ్రామంలో వైసీపీ నాయకులు నూతలపాటి హనుమయ్య మాతృమూర్తి సీతారావమ్మ మృతి చెందటంతో వారి ఇంటికి సీతారావమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అమరావతి లోనే పార్టీ నాయకులు బూతు లెవెల్ కన్వీనర్ వెలగలేటి చంచు రామారావు గుండెపోటుతో మృతి చెందటానికి తెలుసుకున్న ఆయన మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని వ్యక్తం చేశారు. అమరావతి ఉపసర్పంచి నిమ్మ విజయసాగర్ బాబు, పార్టీ మండల నాయకులు భవిరిశెట్టి హనుమంతరావు ,వైసిపి నాయకులు కొండవీటి కోటేశ్వరరావు, అశ్మీర్ తదితరులు పాల్గొన్నారు.

స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్రాకు కృషి చేయాలి

విశాలాంధ్ర–రెంటచింతల: ఆరోగ్యవంతమైన స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ లక్ష్యంగా స్వర్ణాంధ్ర 2047 కార్యక్రమానికి సీఎం చంద్రబాబు శ్రీకారం చుట్టిన క్రమంలో అందరూ కృషి చేయాలని మండల తెలుగుదేశం నాయకుడు గొంటు సుమంత్ రెడ్డి అన్నారు. శనివారం రెంటచింతలలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయం నుంచి అధికారులు, ప్రజా ప్రతినిధులు, పారిశుధ్య కార్మికులు ర్యాలీ చేపట్టి పరిసరాల పరిశుభ్రత పై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమ నిర్వహణలో భాగంగా రోడ్లపై పేరుకుపోయిన చెత్త కుప్పలను తొలగించి రహదారులను శుభ్రపరిచారు. ర్యాలీని ఉద్దేశించి సుమంత్ రెడ్డి మాట్లాడుతూ పర్యావరణ పరిశుభ్రతపై అవగాహన కల్పించే స్వచ్ఛత కోసం అందరూ అంకితభావంతో పనిచేయాలన్నారు. స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ కోసం ఇచ్చిన పిలుపును అందరూ పాటించాలన్నారు. ఎంపీడీవో సరోజినీ దేవి, అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

ఆరో తరగతి ప్రవేశ పరీక్ష

విశాలాంధ్ర – దాచేపల్లి : స్థానిక ఆదర్శ పాఠశాలలో ఆరో తరగతి ప్రవేశ పరీక్షలు సోమవారం జరుగుతాయని ప్రిన్సిపాల్ రవికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. 100 సీట్లకు గాను 251 మంది విద్యార్థులు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసినట్లు చెప్పారు. ప్రతి విద్యార్థి ఆధార్ కార్డు, హాల్ టికెట్ తీసుకురావాలని ఆయన కోరారు.

అక్షర హాలీకుడు బుజ్జిబాబుకు పౌర సన్మానం

విశాలాంధ్ర–చిలకలూరిపేట: అక్షర హాలీకుడు దార్ల బుజ్జిబాబు అని పలువురు పట్టణ ప్రముఖులు ప్రశంసించారు. పట్టణానికి చెందిన బాలల రచయిత దార్ల బుజ్జిబాబుకు పార్వతీపురం కు చెందిన సాహితీహరి సంస్థ బాల సాహిత్య పురస్కారంతో పాటు, బాల సాహిత్యభూషణ్ బిరుదును మన్యం జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ చేతుల మీదుగా ఇటీవల ప్రధానం చేసింది. ఈ సందర్భంగా జ్ఞానేశ్వరి అర్బన్ అండ్ రూరల్ డెవలప్ మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో పట్టణంలోని వాసవీ జ్ఞాన మందిరంలో శనివారం పౌర సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ బాలల మానసిక వికాసం కోసం, వారిలో పరిజ్ఞానం పెంచేలా బుజ్జిబాబు ఎన్నో పుస్తక రచనలు చేశారని కొనియాడారు. ఈ సందర్భంగా బుజ్జిబాబు దంపతులను ఘనంగా సన్మానించారు. బీఎస్ఎన్ఎల్ రిటైర్డ్ ఏఈ ఏవీ శివయ్య అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో పెన్షనర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు లంకా ఆదినారాయణరెడ్డి, రిటైర్డ్ ఎక్సైజ్ సీఐ గోరంట్ల నారాయణ, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఎం రాధాకృష్ణ, చుక్కా వెన్సెంట్‌పాల్, డి పుల్లయ్య, మాదాసు భానుప్రసాద్, గేరా యాకోబు, పి బుల్లిబాబు, బి శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీల్లో 'ఈ–ప్రోగ్రామ్'

విశాలాంధ్ర–నూజెండ్ల : స్వర్ణాంధ్ర–స్వచ్ఛ ఆంధ్రలో భాగంగా మండల కేంద్రంలోని అన్ని గ్రామ పంచాయతీలలో 'ఈ–ప్రోగ్రాం' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎలక్ట్రానిక్ వ్యర్థా లను స్వీకరించి ఎస్‌డబ్ల్యూపిసి షెడ్లకు తరలించి రీసైక్లింగ్ చేస్తారని మండల స్పెషల్ ఆఫీసర్ వరదా సుబ్బారావు అన్నారు. వాడి పక్కన పడేసిన ఎలక్ట్రానిక్ వస్తువులైన వాటిని ఈరోజు సేకరించారని, వీటిని తిరిగి ఎస్‌డబ్ల్యూపిసి షెడ్స్‌కి పంపిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి పావులూరి ఉమాదేవి, సర్పంచ్ వీర్ల వెంకట స్వామి, ఈఓపిఆర్డి రబ్బాని, పంచా యతీరాజ్ ఏఈ అల్లాబక్షు, ఏపీఓ అంజనేయరాజు, హౌసింగ్ ఏఈ ఎలమంద, పంచాయతీ కార్యదర్శులు, స్వచ్ఛభారత్ మండల రిసోర్స్ కోఆర్డినేటర్ కంచర్ల సుబ్బరామయ్య సచివాలయ సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు

మెరుగైన పారిశుద్ధ్యానికి కృషి చేయాలి

విశాలాంధ్ర – దాచేపల్లి : మెరుగైన పారిశుద్ధ్యం కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని తహశీల్దార్ కుటుంబరావు, ఎంపీడీఓ పప్పుల రత్నం కోరారు. స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ ప్రతిజ్ఞ కార్యక్రమంలో భాగంగా శనివారం ముత్యాలంపాడు పంచాయతీ పరిధిలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ వేస్ట్, పారిశుద్ధ్యంపై ప్రజలకు అవగాహన కల్పించారు. అదేవిధంగా విద్యుత్ శాఖ రెవెన్యూ విభాగం నారాయణపురం కార్యాలయంలో కూడా అధికారులు, ఉద్యోగులు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమాల్లో డీఈఈ వీరేశ్వరరావు, ఏఓ సందీప్ కుమార్, జేఏఓ ఆశీర్వాదం, ఈఓపీఆర్డీ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర ర్యాలీ

విశాలాంధ్ర–మాచర్ల : స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఎమ్మార్వో బి.కిరణ్ కుమార్, కమిషనర్ డి.వేణు బాబు ఆధ్వర్యంలో శనివారం ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ముఖ్య అతిథిగా మున్సిపల్ రీజనల్ డైరెక్టర్ ఎస్.హరికృష్ణ హాజరై మాట్లాడుతూ ప్లాస్టిక్, ఈ–వ్యర్థాలతో భూమి, గాలి విషపూరితంగా మారే అవకాశం ఉందన్నారు. దీంతో మానవ మనుగడకే ప్రమాదం పొంచి ఉందన్నారు. ఖండమైన ఎలక్ట్రానిక్, కమ్యూనికేషన్ విడిభాగాలను మునిసిపల్ అధికారులు ఏర్పాటు చేసిన ఈ వేస్ట్ కలెక్షన్ సెంటర్‌కు అందించాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. సాయి కృష్ణ హోటల్ ఏరియాలో మానవహారం ఏర్పాటు చేశారు. డిటి వాణి, ఎంఈఓ అల్లి సురేష్, మెప్మా అధికారి రాజశేఖర్ పాల్గొన్నారు.

సర్దార్ గౌతు లచ్చన్న వర్ధంతి

విశాలాంధ్ర–మాచర్ల: స్వాతంత్య్ర సమరయోధుడు సంఘసంస్కర్త గౌతు లచ్చన్న వర్ధంతిని పల్నాడు జిల్లా గౌడ సంఘం వైస్ ప్రెసిడెంట్ కొండలు గౌడ్ ఆధ్వర్యంలో శనివారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ కార్యాలయం ఎదురుగా ఉన్న గౌతు లచ్చన్న విగ్రహానికి పూలమాలలు దృశ్యాలు వాళ్లతో నివాళులర్పించారు. అనంతరం కొండలు గౌడ్ మాట్లాడుతూ నాటి తెల్లదొరలతో ఎదురీది పోరాడిన మహనీయుడు గౌతు లచ్చన్న అని, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి మరువలేనిదన్నారు. ఆయన జీవితం నేటి తరానికి ఆదర్శమన్నారు. కార్యక్రమంలో నర్సింగ్ సత్యం గౌడ్, ఉప్పల పాటి సైదులు గౌడ్, ఉప్పలపాటి హనుమంతు గౌడ్, బత్తిన వెంకటేశ్వర్లు, పోతునూరి పిచ్చయ్యా గౌడ్, గాలి వెంకట కోటేశ్వరరావు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పరిశుభ్రతే ఆరోగ్యం : ఫిరోజ్ ఖాన్

విశాలాంధ్ర-పొన్నూరు: నిడుబ్రోలు ప్రభుత్వ వైద్యశాలలో శనివారం స్వచ్ఛతాహి సేవా కార్యక్రమం జరిగింది. వైద్యశాల సూపరిండెంట్ డాక్టర్ ఫిరోజ్ ఖాన్, వైద్య సిబ్బంది పాల్గొని పరిసరలలో పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రధానంగా ఈ-వేస్ట్ వ్యర్థాలపై మున్సిపల్ సిబ్బందితో కలిసి అవగాహన చేపట్టారు. అనంతరం స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా రోగులను పరీక్షించారు. అనంతరం ఘన వ్యర్థాలను నివారించి పర్యావరణాన్ని రక్షించాలని నినాదాలు చేసి ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో వైద్యశాల సిబ్బందితోపాటు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర-పొన్నూరు: పట్టణంలోని గాంధీ బొమ్మ సెంటర్ వద్ద శనివారం ఆంధ్రప్రదేశ్ గ్రామ వార్డు సచివాలయ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం, పొన్నూరు పురపాలక సంఘం సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మున్సిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్ బాబు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వేసవిలో ప్రజల ఒకటి దాహార్తి తీర్చేందుకు సచివాలయ ఉద్యోగులు ముందుకు రావడం అభినందనీయమన్నారు. వీరిని స్ఫూర్తిగా తీసుకొని పట్టణంలో దాతలు ముందుకు వచ్చి వేసవిలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివాస్ ర్యాలీ

విశాలాంధ్ర-రొంపిచర్ల: మండల కేంద్రమైన రొంపిచర్లలో శనివారం స్వచ్ఛ భారత్ మిషన్ ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివాస్ ర్యాలీ నిర్వహించారు. ప్రతి నెలా మూడవ శనివారం జరిగే స్వచ్ఛత దినోత్సవం నిర్వహణలో భాగంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించి గ్రామస్థులకు పరిసరాల శుభ్రత, వ్యక్తిగత శుభ్రత గురించి అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎండిఓ కె.వ్యాఘ్రాబాబు మాట్లాడుతూ ఇ-వ్యర్థాలు, వాడేసిన విద్యుత్ పరికరాలు, టెలివిజన్లు, సెల్ ఫోన్లు వంటి వాటిని పారవేయకపోతే ప్రమాదకరంగా మారుతాయని అన్నారు. వాటి వలన పర్యావరణానికి ముప్పు వాటిల్లే అవకాశముందని అన్నారు. అనంతరం గ్రామ సచివాలయంలో వాటిపై అవగాహన కలిగించారు. ఇఓపిఆర్డీ సతీష్, ఎపిఓ ప్రసాద్, గ్రామ సర్పంచ్ టి.జయమ్మ, మాజీ సర్పంచ్ పడాల చక్రారెడ్డి, గ్రామ కార్యదర్శి నాగేశ్వరరావు, హైస్కూల్ ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, గ్రామస్థులు పాల్గొన్నారు.

వైసీపీ కార్యాలయం ప్రారంభం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గుంటూరు బస్టాండ్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సమీపంలో తూర్పు నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త షేక్.నూరి ఫాతిమా నెలకొల్పిన 'వైసీపీ నగర కార్యాలయం, తూర్పు నియోజకవర్గ కార్యాలయాన్ని వైసీపీ రీజనల్ కో-ఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి ఘనంగా ప్రారంభించారు. కార్యాలయ ప్రాంగణంలో వైఎస్సార్‌సీపీ జెండాను ఎగురవేశారు. జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు అంబటి రాంబాబు, మాజీ ఎంపీ మోదుగుల వేణుగోపాల్‌రెడ్డి, డిప్యూటీ మేయర్, తాడికొండ వైసీపీ సమన్వయకర్త డైమండ్ బాబు, మంగళగిరి సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ నిమ్మకాయల రాజనారాయణ, మాజీ గ్రంథాలయ చైర్మన్ బత్తుల దేవానంద్, కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఈ-చెక్‌పై అవగాహన ప్రదర్శన

విశాలాంధ్ర-నరసరావుపేట: రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛ నగరాలు... స్వచ్ఛ గ్రామాలు... స్వచ్ఛ ఆంధ్రా... స్వచ్ఛభారత్‌లో భాగంగా ప్రతిష్ఠాత్మకంగా స్వర్ణాంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రతి మాసం మూడో శనివారం నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ మూడో శనివారం ఇ-చెక్ అనే థీమ్‌తో స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా నరసరావుపేటలోని స్థానిక గాంధీ పార్క్ వద్ద జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు,ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు పాల్గొన్నారు. ఈ - వ్యర్థాల ప్రత్యేక నిర్వహణ కార్యక్రమంలో భాగంగా ఇండ్లు, హాస్పిటల్స్,ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేట్ సంస్థల నుండి ఉత్పన్నమయ్యే కంప్యూటర్లు, టీవీలు రేడియో,మొబైల్ ఫోన్లు, వాషింగ్ మిషన్లు, మైక్రో ఓవెన్లు,సిడి ప్లేయర్లు, ఫ్యాన్లు తదితర వస్తువులను పర్యావరణ హితంగా నిర్వహించడం ద్వారా రీసైక్లింగ్ చేయడంపై అవగాహన ప్రదర్శనను ఏర్పాటు చేశారు. మెప్మా, మున్సిపాలిటీ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్ ను ఈ - వ్యర్థాల ప్రత్యేక నిర్వహణకు సంబంధించిన ప్రదర్శనను కలెక్టర్, శాసనసభ్యులు పరిశీలించారు.

అరాచక పాలన సాగిస్తున్న కూటమి ప్రభుత్వం: దొంతిరెడ్డి

విశాలాంధ్ర-మంగళగిరి: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అరాచక పాలనను నడుపుతుందని వైసీపీ నియోజకవర్గ సమన్వయకర్త దొంతి రెడ్డి వేమారెడ్డి అన్నారు. శనివారం మంగళగిరి నగర పరిధిలోనే వైసిపి నియోజకవర్గ కార్యాలయంలో విలేకరుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా దొంతి రెడ్డి వేమారెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తూ వైసిపి సోషల్ మీడియా యాక్టివిస్ట్ పాలేటి కృష్ణవేణిని అక్రమంగా అరెస్టు చేయటం అందుకు నిదర్శనమని అన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత కక్షపూరిత రాజకీయాలే నడుస్తున్నాయని వేమారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. గుంటూరు జైల్లో మూలాకత్తులో కృష్ణవేణి కన్నీటి పర్యంతం అయిందని ఆయన అన్నారు. ఆమెను అనేక విధాలుగా ఇబ్బందులకు గురి చేస్తూ మానసికంగా కూటమి ప్రభుత్వం ఇబ్బందులకు గురిచేస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సిఐ భాస్కర్ దుర్భాషలాడుతూ అవమానపరుస్తున్నారని ఆయన అన్నారు. ఈ సమావేశంలో వైసిపి నాయకులు జంగా నాగిరెడ్డి, గౌస్, నందిగామ ఆకాష్, గోపిరెడ్డి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

తహశీల్దార్‌ను సత్కరించిన టీడీపీ నేతలు

విశాలాంధ్ర-రెంటచింతల : మండల తహసీల్దార్ కార్యాలయంలో కొత్తగా నియమితులై బాధ్యతలు చేపట్టిన తహసీల్దార్ మేరీ కనకంను శనివారం మండల తెలుగుదేశం పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలందించి శాలువా కప్పి సత్కరించారు. కూటమి ప్రభుత్వంలో ప్రజాకాంక్షలకు అనుగుణంగా కార్యాలయ సిబ్బంది సేవలు అందించేలా ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి కృషి చేయాలని టీడీపీ నేతలు తహసీల్దార్‌కు ఈ సందర్భంగా విన్నవించారు. ప్రజలకు సంక్షేమం, విద్య ,వైద్యంతో పాటు రైతన్నలకు మెరుగైన సేవలందించడంలో సిబ్బందికి తగు సూచనలు చేసి రాజకీయ నేతలు, అధికారులు సత్సంబంధాలతో ముందుకు సాగాలని అభిలషిస్తున్నట్లు తహసీల్దార్ కు టీడీపీ నేతలు తెలిపారు. చట్టపరమైన చర్యలతో ప్రజలకు సులువుగా పనులు చేసేవిధంగా చర్యలు చేపట్టి, ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి త్వరితగతిన పనులు పూర్తి చేయడానికి సహకరిస్తానని వారికి తహసీల్దార్ హామీనిచ్చారు. కార్యక్రమంలో మండల మాజీ వైస్ ఎంపిపి గొంటు సుమంత్ రెడ్డి,పిహెచ్ సి మాజీ చైర్మన్ బోదపాటి రామకృష్ణ,ఒరుగంటి ఇన్నారెడ్డి, అప్పయ్య తదితరులు పాల్గొన్నారు.

తురక వీరాస్వామికి ఘన సత్కారం

విశాలాంధ్ర - పిడుగురాళ్ల : పిడుగురాళ్ల వ్యవసాయ మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్‌గా ఎంపికైన తురక వీరాస్వామిని బిసి సంఘ నాయకులు ఘనంగా సత్కరించారు. పట్టణ తెదేపా కార్యాలయంలో శనివారం బిసి సంఘం ఆధ్వర్యంలో యార్డ్ చైర్మన్ వీరాస్వామి సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నామినేటెడ్ పదవుల్లో బీసీలకు సముచిత స్థానం కల్పించిన కూటమి ప్రభుత్వానికి నియోజకవర్గ బీసీ సంక్షేమ సంఘం ప్రత్యేక ధన్యవాదాలు తెలిపింది. మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా వడ్డెర సామాజిక వర్గానికి చెందిన తెదేపా సీనియర్ నేత తురక వీరాస్వామిని నియమించటం ఎంతో సంతోషకరమైన విషయమన్నారు. బిసి సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు కొక్కరకొండలు అధ్యక్షతన జరిగిన సమావేశంలో వెనుకబడిన వర్గాలకు అండగా వుండి ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సమావేశంలో బీసీ కళామండలి రాష్ట్ర కన్వీనర్ ముప్పన వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షుడు యడవల్లి కొండల గౌడ్, సైదా, యరగాని వెంకట్ లడ్డు, దాసరి నాగరాజు, నలబోతుల గాలయ్య, మల్ల రవి, వల్లెపు రామకృష్ణ, దేవళ్ల దుర్గారావు, జమ్మిశెట్టి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఫైనాన్స్ స్టేట్ కమిటీ మెంబర్‌గా పోలూరి

విశాలాంధ్ర-మాచర్ల : 16వ ఫైనాన్స్ స్టేట్ కమిటీ మెంబర్‌గా మాచర్ల మున్సిపల్ చైర్మన్ పోలూరి నరసింహారావు ఎంపికయ్యారు. ఈ మేరకు ఇటీవల తిరుపతి కలెక్టరేట్ భవన్ లో కేంద్ర కమిటీ సభ్యుల చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా శనివారం మున్సిపల్ కార్యాలయంలో పోలూరి నరసింహారావు మాట్లాడుతూ రాష్ట్రంలోని 101 మున్సిపాలిటీలకు గాను 15 మందిని ఎంపిక చేశారని, వారిలో 4 మేయర్లు కాగా మిగతా 11 మంది మున్సిపల్ చైర్మన్లుగా ఉన్నారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాలనలో మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మారెడ్డి నేతృత్వంలో మాచర్ల పట్టణాభివృద్ధికి కృషి చేయనున్నట్టు ఆయన పేర్కొన్నారు. పదవీకాలం 5 సంవత్సరాల పాటు ఉంటుందన్నారు. తన నియామకానికి కృషి చేసిన ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం కౌన్సిలర్ ముదిశెట్టి శ్రీనివాసరావుతోపాటు ఆ పార్టీ నేతలు గట్ల కోటిరెడ్డి, చందు గౌడ్ నరసింహారావును పూల మాలలు దృశ్యాలు వాళ్లతో ఘనంగా సత్కరించారు.

బడుగుల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయం: డా॥ఉమా శంకర్

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : బడుగు బలహీన వర్గాల ఆరోగ్య పరిరక్షణే తమ ధ్యేయమని ప్రముఖ సీనియర్ గైనకాలజిస్ట్ డాక్టర్ శనక్కాయల ఉమా శంకర్ అన్నారు. తాడికొండ నియోజకవర్గ పరిధిలోని అమీనాబాద్ గ్రామం వద్ద అహల్య ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్త్రీ సంబంధిత సమస్యలతో, అలాగే ఇతర సమస్యలతో బాధపడుతున్న సుమారు 155 మంది స్త్రీలు, పురుషులు ఈ ఉచిత వైద్య శిబిరాన్ని ఉపయోగించుకున్నారు. వారికి అవసరమైన మందులు కూడా ఉచితంగా అందజేశారు. అనంతరం డాక్టర్ ఉమా శంకర్ మాట్లాడుతూ వైద్య పరంగా పేద ప్రజలకు ప్రభుత్వాలు చేస్తున్న సేవలలో భాగంగా తమ వంతు వైద్య సేవలు అందించాలన్న ఉద్దేశ్యంతో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సద్వినియోగం చేసుకుని తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కోరారు. ఈ శిబిరంలో డాక్టర్ శిరీష, డాక్టర్ కరీమున్, అహల్య హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

అగ్ని భద్రతా ప్రమాణాలు పాటించాలి

విశాలాంధ్ర - దాచేపల్లి : అగ్ని భద్రతను నిర్ధారించి దేశాభివృద్ధికి సహకరించాలని అగ్నిమాపక శాఖ పల్నాడు జిల్లా డీఎఫ్ఓ శ్రీధర్ బాబు ప్రజలను కోరారు. ఈ నెల 14 నుంచి జరుగుతున్న అగ్నిమాపక వారోత్సవాలు 20తో ముగియనున్నాయి. దీనిలో భాగంగానే శనివారం గామాలపాడు సాగర్ సిమెంట్స్ కర్మాగారంలో నిర్వహించిన సభకు ఫ్యాక్టరీ వైస్ ప్రెసిడెంట్ సుబ్బారావు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన డీఎఫ్ఓ శ్రీధర్ బాబు మాట్లాడుతూ పరిశ్రమల్లో కార్మికులు అప్రమత్తంగా ఉండి అగ్ని ప్రమాదాల నివారణకు తోడ్పడాలని సూచించారు.

CHANGE OF SURNAME

I, **VADALAMUDI NEHA LIKHITA** (Old Name), D/o. **Vadlamudi Malleswara Rao**, Resident of H.No.16-21-118/2, Pothuri Vari Street, PLP Park, Old Guntur, Guntur - 522001, Guntur District, Andhra Pradesh. I have changed my surname as **VADLAMUDI NEHA LIKHITA** (New Name) D/o. **Vadlamudi Malleswara Rao.** Hereafter my surname is known as **VADLAMUDI NEHA LIKHITA** (New Name) D/o. **Vadlamudi Malleswara Rao.**

CHANGE OF NAME

I, **GRANDHI VENKATADRI** S/o. **GRANDHI ANJAIAH** (Old Name) , Resident of Door No: 26-30-50, Raavi Residency, A.T. Agraharam 4th Line, Boring Pump Centre, Guntur, Guntur District, Andhra Pradesh - 522004. I have changed my name as **GRANDHI VENKATADRI** S/o. **GRANDHI ANJANEYALU** (New Name). Hereafter my name is known as **GRANDHI VENKATADRI** S/o. **GRANDHI ANJANEYALU** (New Name).

బ్యాంకు డిపాజిట్ బాండ్ పోయినది

దొరెడ్ల రాహుల్ తండ్రి మల్లికార్జునరావు అను నేను పల్నాడు జిల్లా మాచర్ల మండలం గన్నవరం గ్రామ నివాసినై యున్నాను. అయితే నాకు సంబంధించిన యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లో నేను ఫిక్స్ డిపాజిట్ గా చేసిన **TDR No : 511113** గా గల బాండ్ ఈ నెల 12న నా స్వగ్రామమైన గన్నవరం నుండి మాచర్లకు బస్సులో వస్తుండగా బాండ్ తో కూడిన బ్యాగ్ కనిపించకుండా పోయినది. ఎంత వెతికినను కనబడటం లేదు. ఎవరికైనా దొరికిన యెడల సెల్ **9391493558** నెంబర్‌కు తెలియజేయగలరు.

విశాలాంధ్ర

ఆదివారం 20 ఏప్రిల్ । 2025

పోలీస్ స్టేషన్‌లో స్వచ్ఛ భారత్

విశాలాంధ్ర-నరసరావుపేట: వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో స్వచ్ఛ భారత్ కార్యక్రమం శనివారం నిర్వహించారు. పోలీస్ స్టేషన్ ప్రాంగణం, పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రత, పారిశుద్ధ్య పరిరక్షణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో స్టేషన్‌లోని సిబ్బంది అంతా పాల్గొని, స్వచ్ఛతపై తమ కర్తవ్యాన్ని నెరవేర్చారు. అందరూ కలిసికట్టుగా శ్రమించి, ప్రాంగణాన్ని శుభ్రంగా ఉంచే దిశగా కీలక పాత్ర పోషించారు.

నాటికలకు విశేష స్పందన

విశాలాంధ్ర-పెద నందిపాడు : వరగాని గ్రామంలో లావు వెంకటేశ్వర్లు, కల్లూరి నాగేశ్వరరావు కళా పరిషత్ ఆధ్వర్యంలో రెండు తెలుగు రాష్ట్రాల 9వ ఆహ్వాన నాటిక పోటీలు డాక్టర్ టి.విజయేంద్రరావు కళా ప్రాంగణం నందు కళాభిమానుల విశేష స్పందన మధ్య ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను జాస్తి రంగారావు(అసిస్ట్), జనసేన నియోజకవర్గ సమన్వయకర్త కొర్రపాటి నాగేశ్వరరావులు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అరవింద్ ఆర్ట్స్ తాడేపల్లి వారి 'విడాకులు కావాలి, అమరావతి ఆర్ట్స్ చిగురు మేఘం, మైత్రి కళానిలయం విజయవాడ వారి బ్రహ్మ స్వరూపం నాటికలను ప్రదర్శించారు. కుటుంబ నేపథ్యంలో సాగే నాటికలు ఆహూతులను ఆకట్టుకున్నాయి. తదుపరి జాస్తిరంగారావుకు రోటరీ వ్యవస్థాపకులు పాల్ హారిస్ పురస్కారాన్ని ప్రధానోత్సవం చేసి వారి దంపతులను కళాపరిషత్ అధ్యక్షులు పోపూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ మాజీ గవర్నర్లు రత్నప్రభాకర్, తాళ్ల రాజశేఖర్ రెడ్డి, ఎలక్ట్ గవర్నర్ ఎస్.వి రాంప్రసాద్, అసిస్టెంట్ గవర్నర్ మలినేని పెరుమాళ్ళు, డిప్యూటీ గవర్నర్ పాటిబండ్ల శివరంజని, పరిషత్తు గౌరవ అధ్యక్షులు ముద్దన రాఘవయ్య చౌదరి, రోటరీ క్లబ్ అధ్యక్షులు ఎన్.శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా జనసేవాదళ్ శిక్షణ

విశాలాంధ్ర-మంగళగిరి: జనసేవాదళ్ రాష్ట్రస్థాయి శిక్షణ తరగతులలో పదవ రోజు యువత ఎంత ఉత్సాహంగా పాల్గొని శిక్షణ పొందుతున్నారు. శనివారం మంగళగిరి మండలంలోని చిన్న కాకాని గ్రామంలో ఏర్పాటుచేసిన జనసేవా దళ్ శిక్షణ తరగతులకు ఇన్‌స్ట్రక్టర్ లుగా నార్ల వెంకటేశ్వర రావు, నూతలపాటి వెంకటేశ్వరరావు, పియల్ వెంకటేశ్వరరావు, హేమ శంకర్, మురళీలు, వ్యవహరిస్తున్నారు. వీరి శిక్షణలో యువత ఎంతో ఉత్సాహంగా శిక్షణను తీసుకుంటున్నారు. ఈ శిక్షణా శిబిరాన్ని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, సహాయ కార్యదర్శులు యార్లగడ్డ వెంకటేశ్వరరావు, కంచర్ల కాశయ్య, మండల కార్యదర్శి జాలాది జాన్ బాబు, పొదిలి మరియదాసు, కుక్కమల్ల ధను సందర్శించారు.

'సుమేధ' లో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: స్థానిక ఎన్జీజీవోస్ కాలనీ సుమేధ హైస్కూల్‌లో శనివారం స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. స్కూల్ డైరెక్టర్ మున్నంగి చంద్రశేఖర్‌రెడ్డి 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర' గురించి అవగాహన కల్పించారు. స్కూల్‌లో గ్రీన్ కలర్ డే ఆక్టివిటీని నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులు, ప్రిన్సిపాల్ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

క్రమశిక్షణ, అంకితభావాల్లో మార్గదర్శి.. గన్నమనేని వెంకయ్య

విగ్రహావిష్కరణలో ఎంపీ లావు, చీఫ్ విప్ జీవీ, సీపీఐ జిల్లా కార్యదర్శి మారుతి

విశాలాంధ్ర-వినుకొండ : ప్రజా జీవితం, రాజకీయాల్లా క్రమశిక్షణ, అంకితభావంతో పనిచేసే విషయంలో గన్నమనేని వెంకయ్య నేటితరానికి మార్గదర్శి అని తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ పార్టీ నేత, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు కొనియాడారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి అధికారంలో ఉన్నా లేకున్నా నిజమైన కార్యకర్తగా, నాయకుడిగా వెంకయ్య సేవలు వెలకట్టలేనివని అన్నారు. వినుకొండ పట్టణంలోని వెన్నెల సూపర్ మార్కెట్ ఎదురుగా కాలువ కట్ట వద్ద టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ గన్నమనేని వెంకయ్య విగ్రహాన్ని శనివారం వారు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మా రెడ్డి మరో అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ వెంకయ్య విగ్రహం ఏర్పాటుకు సహకరించిన పార్టీ నాయకులు, కార్యకర్తలకు అభినందనలు తెలిపారు. మిలటరీ నుంచి వచ్చి సర్పంచ్‌గా, మండలస్థాయి నాయకుడిగా, మార్కెట్ యార్డ్ కమిటీ ఛైర్మన్‌గా ఆయన ఎదిగిన క్రమంలో వెంకయ్య అందరినీ కలుపుకుని ముందుకు వెళ్లారన్నారు. ఆయన మరణం తెలుగుదేశం పార్టీతో పాటు వ్యక్తిగతంగా తనకూ తీరని లోటని నివాళులు అర్పించారు. 2019 ఎన్నికల్లో ఓడిపోయిన మరసటి రోజే వచ్చి పార్టీ ఆఫీస్ వద్ద కూర్చుకుని వైకాపా ప్రభుత్వం నియంత పోకడలకు ఎదురు నిలిచి పోరాడారన్నారు. ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ.. గన్నమనేని వెంకయ్య సేవల్ని స్మరించుకున్నారు. ఆయన నిబద్ధత, కార్యదీక్ష ఆదర్శనీయం, వారి ఆశయాలు కొనసాగించడం మనందరి బాధ్యత అన్నారు. ప్రజల కోసం పని చేసినవారికి మాత్రమే వెంకయ్య తరహాలో గౌరవం లభిస్తుందని.. నేటి తరం అందరికీ అదే స్ఫూర్తి కావాలన్నారు. ఆయనకు ఇలాంటి మంచి కార్యక్రమాల ద్వారా నిజమైన నివాళి ఇచ్చినట్లు అవుతుందన్నారు. పల్నాడు జిల్లా సీపీఐ కార్యదర్శి ఏ.మారుతీ వరప్రసాద్ మాట్లాడుతూ గన్నమనేని వెంకయ్య పార్టీ వేరైనా తనకెంతో ఆప్తులుగా ఉండేవారని. ఆయన ఆర్మీలో పనిచేసి వచ్చిన అనంతరం టిడిపిలో చేరి ఈపూరు మండలంలో పలు సమస్యాత్మక గ్రామాలలో ఇరు వర్గాల ఘర్షణలను చాకచక్యంగా పరిష్కరించి ప్రశాంత వాతావరణానికి కృషి చేసేవారని అన్నారు. అలాగే వెంకయ్య వినుకొండ వచ్చిన నాటి నుండి కమ్యూనిస్టు పార్టీలతో కలసి మెలసి ఉంటూ ప్రజా సమస్యలపై చేపట్టే ఉద్యమాలలో వెంకయ్య కూడా ఆ పార్టీ తరపున ముందుకు వచ్చి తమ గళం వినిపిస్తూ సంఘ వ్యతిరేక శక్తులపై ఆర్మీ సైనికునిలా పోరాడే వారన్నారు. గన్నమనేని వెంకయ్య మన మధ్య లేకపోవడం విచారకరమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు మక్కెన మల్లికార్జున రావు, బిజెపి ఇన్ ఛార్జ్ యార్లగడ్డ లెనిన్ కుమార్, జనసేన నాయకులు నాగ శ్రీను రాయల్, నిస్సంకర శ్రీనివాసరావు, రాపర్ల జగ్గారావు, టిడిపి రాష్ట్ర లీగల్ సెల్ లాయర్ ఎన్.రామకోటేశ్వరరావు, లాయర్ సైదారావు, మండల పార్టీ అధ్యక్షులు తిరుమల శెట్టి బాలయ్య, పి.వి.సురేష్ బాబు, అయినాల కోటేశ్వరరావు, వేణు, కాటన్ కోటేశ్వరరావు కిషోర్, గన్నమనేని కుటుంబ సంభ్యులు అలాగే టిడిపి శ్రేణులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

శివరాత్రి వెంకటేశ్వరరావుకు సీపీఐ నాయకుల నివాళి

విశాలాంధ్ర-మంగళగిరి: సీపీఐ నాయకులు, ఏఐటీయూసీ పట్టణ నాయకులు శివరాత్రి వెంకటేశ్వరరావు(78) గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం ఉదయం మృతి చెందారు. ఆయన భౌతిక కాయానికి సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు. సీపీఐ పట్టణ కార్యదర్శి అన్నవరపు ప్రభాకర్ పార్టీ పతాకాన్ని కప్పి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. నివాళులర్పించిన వారిలో ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని సత్యనారాయణ, ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లలమర్రి నాగేశ్వరరావు, సీపీఐ 17వ వార్డు శాఖ కార్యదర్శి గండికోట దుర్గారావు, బాపనపల్లి వెంకటేశ్వరరావు, గోహర్ జానీ తదితరులు పాల్గొన్నారు.

ముందుకు సాగని రియల్ దందా..

విశాలాంధ్ర-తాడికొండ: తాడికొండ పరిసరాలలో గత సెప్టెంబర్ మాసం నుండి రియల్ ఎస్టేట్ వ్యాపారం ముందుకు సాగటం లేదు. 2014లో తెలుగుదేశం పార్టీ అధికారం చేపట్టటం, అమరావతి రాజధాని రావడంతో తాడికొండ పరిసరాలలో రియల్ ఎస్టేట్ వ్యాపారం జోరుగా సాగింది. రైతులు, వ్యాపారులు లాభ పడ్డారు. 2019లో వైసిపి అధికారం చేపట్టడంతో గత ఐదు సంవత్సరాలు కాలంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం పూర్తిగా దెబ్బతింది. తిరిగి 2024లో టిడిపి అధికారం చేపట్టడంతో మూడు మాసాలు రియల్ ఎస్టేట్ వ్యాపారం బాగా కొనసాగింది. తర్వాత రాజధాని నిర్మాణ పనులు ఆలస్యం కావడంతో వ్యాపారం ముందుకు సాగటం లేదు మే 2న రాజధాని పునర్ నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయి. ప్రధాని మోడీ హాజరు కానున్నారు. నిర్మాణ పనులు ప్రారంభమైతే వ్యాపారం బాగా జరుగుతుందని రియల్ ఎస్టేట్ వ్యాపారులు భావిస్తున్నారు. అయితే రైతులు భూముల ధరలు రూ.కోట్లలో చెబుతుండడంతో అంత ధరకు భూములు కొనుగోలు చేసేందుకు వ్యాపారులు ముందుకు రావడం లేదు. పెట్టుబడులు, ఖర్చులు పెరగడంతో ఆ ధరలకు భూములను కొనుగోలు చేయలేమని చేతులెత్తేస్తున్నారు. రాజధాని నిర్మాణానికి రెండో విడత మరో 50,000 ఎకరాలు భూములు తీసుకుంటామని ప్రభుత్వం ప్రకటించడంతో రైతులు వ్యాపారులు ఆత్మ పరిశీలనలో పడ్డారు రియల్ ఎస్టేట్ వ్యాపారం ముందుకు సాగటం లేదు.

జేఈఈ మెయిన్స్‌లో విజ్ఞాన్ విజయపరంపర

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: ఐఐటీ-జేఈఈ మెయిన్ పరీక్షా ఫలితాల్లో అఖిల భారతస్థాయిలో "విజ్ఞాన్" విద్యా ర్థులు విజయ పరంపర మోగించారని విజ్ఞాన్ విద్యాసంస్థల సమన్వయకర్త గుదిమెళ్ల శ్రీకూర్మనాథ్ శనివారం తెలిపారు. ఈ సందర్భంగా చేబ్రోలు మండలం వడ్లమూడిలోని విజ్ఞాన్ జూనియర్ కళాశాల ప్రాంగణంలో విద్యార్థులకు అభినందన కార్యక్ర మాన్ని ఏర్పాటు చేసారు. కార్యక్రమ ంలో ఆయన మాట్లాడుతూ మా వద్ద ఐఐటీ-జేఈఈ మెయిన్స్ కోచింగ్ తీసుకున్న విద్యార్థులలో 50 శాతం మంది విద్యార్థులు 90 శాతం పర్సంటైల్ వెల్లడించారు. గత 48 సంవత్సరాలుగా పరిమిత సంఖ్యలో ప్రవేశాలు కల్పిస్తూ ప్రతి ఒక్క విద్యార్థి విజయమే లక్ష్యంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. పోటీ పరీక్షలకు తగిన విధంగా తాము అందజేస్తున్న అత్యున్నత స్థాయి విద్యా విధానం వల్లనే తమ విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధిస్తున్నారని పేర్కొన్నారు. అత్యుత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను విజ్ఞాన్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర లావు రత్తయ్య, వడ్లమూడి, గుంటూరు మహిళల జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్స్ జే.మోహన్ రావు, వై. వెంకటేశ్వరరావు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు అభినందించారు.

వైవీని కలిసిన మైనార్టీ నాయకులు

విశాలాంధ్ర-తాడేపల్లి: రాజ్యసభ సభ్యులు వైవీ సుబ్బారెడ్డి, నియోజకవర్గ ఇంచార్జ్ దొంతిరెడ్డి వేమారెడ్డిలకు శనివారం వైసీపీ మాజీ కౌన్సిలర్, మైనారిటీ నాయకులు మొహ మ్మద్ గోరేబాబు కృతజ్ఞతలు తెలిపారు. వక్ఫ్ బోర్డు బిల్లును లోక్ సభలో రాజ్యసభలో ముస్లింలకు అనుకూలంగా వ్యవహరించి కేంద్ర ప్రభుత్వం పెట్టిన ఈ బిల్లును వ్యతిరేకించారు. అలానే సుప్రీం కోర్టులో పిటిషన్ వేసిన సందర్భంగా ఆ పార్టీ అధ్యక్షులు వైస్ జగన్ మోహన్ రెడ్డికి వైవీ సుబ్బారెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ముస్లిం మైనారిటీలను అణచివేసేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ముస్లిం నాయకులు అన్నారు. ముస్లింల ధన, మాన, ప్రాణాలను సైతం లెక్క చేయకుండా స్వాతంత్ర్య పోరాటంలో ముస్లింలు ఏ విధంగా పాల్గొన్నారో అదే విధంగా ఈ సవరణ బిల్లు రద్దయేంత వరకూ అందరి సహకారంతో పోరాటం చేస్తామని అన్నారు. మంగళగిరి నియోజకవర్గం ఇంచార్జ్ దొంతిరెడ్డి వేమారెడ్డి, మాజీ కౌన్సిలర్ మొహమ్మద్ గోరే బాబు, మత పెద్దలు అబ్దుల్ రహీం, నూర్ మొహమ్మద్, మొహమ్మద్ అన్సర్, యండి బాబ్జి, సర్దార్, ఇర్ఫాన్, ఖలీల్, బేగ్, షేక్ కరీముల్లా, ఇబ్రహీం, షఫీ, షేక్ సలీం బాషా, ఖుర్దుస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ డిపోలో స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర

విశాలాంధ్ర-పొన్నూ రు: ఏపీఎస్ఆర్టీసీ పొన్నూరు డిపోలో శనివారం స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిపో మేనేజర్ టి.అజిత కుమారి పాల్గొని మాట్లాడుతూ ప్రతి నెల 3వ శనివారంలో జరుపుకొను స్వర్ణఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంపై సిబ్బందికి వివరించారు. డిపో గ్యారేజీ లో ఉన్న ఈ వేస్ట్ వస్తువులను ఎక్కడ బడితే అక్కడ వేయకుండా వాటిని ఒక చోట పెట్టి సంబధిత వారికి అప్పచెప్పాలని, ప్రతి రోజు పరిసరాలను శుభ్ర పరుచుకోవాలి అని, ప్రయాణికులకు పరిశుభ్రత గల బస్సును అందించి సురక్షితమైన ప్రయాణం అందించాలని తెలియజేసినారు. అనంతరం గేట్ మీటింగ్ లో పాల్గొన్న 53 మంది సిబ్బందిచే స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు.